ప్రజాశక్తి

ఆదివారం 4 జనవరి 2026

12 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

స్ఫూర్తిదాయకంగా చర్చలు

- ★ కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు
- ★ ఉత్తేజంగా కొనసాగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభ
- ★ నేడు మహా ప్రదర్శన, బహిరంగ సభ

తీర్మానాలకు చేతులెత్తి ఆమోదం తెలుపుతున్న ప్రతినిధులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో / అనతలవట్టం ఆనందన్ నగర్

గత నెల 31న ప్రారంభమైన సిఐటియు 18వ అఖిల భారత మహాసభ ఆదివారంతో ముగియనుంది. విశాఖ సాగర తీరంలోని ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో ఆహ్లాదకర వాతావరణంలో, ఉత్తేజపూరితమైన చర్చలతో గడిచిన నాలుగు రోజుల పాటు సభలో ప్రతినిధులు పాల్గొన్నారు. కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ప్రవేశపెట్టిన నివేదికపై ప్రతినిధుల సభలో విస్తృత చర్చ జరుగుతోంది. గడచిన మూడేళ్లలో దేశంలో పలుచోట్ల జరిగిన కార్యకలాపాల నివేదికపై 59 మంది ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. తర్వాత ప్రవేశపెట్టిన నిర్మాణ నివేదికపై 52 మంది చర్చల్లో భాగస్వాములయ్యారు. బిజెపి కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రత్యామ్నాయ విధానాలపై ఈ సందర్భంగా 1300 మంది ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. దేశ వ్యాప్తంగా ప్రత్యామ్నాయ విధానాలపై విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఈ మహాసభలో చర్చలు సాగాయి.

అఖిల భారత నాయకత్వం దిశానిర్దేశం

సిఐటియు నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరుగనుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు విశాఖ ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని ఎల్ఐసి బిల్డింగ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం నుంచి మహా ప్రదర్శన ప్రారంభం కానుంది. డాబాగార్డెన్స్, పెన్‌స్కూల్, జగదాంబ, పూర్ణామార్కెట్, టౌన్ కొత్తరోడ్డు మీదుగా సభాస్థలి అయిన ఇందిర ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకోనుంది. 4 గంటలకు బహిరంగ సభ ప్రారంభమై 6.30 వరకూ జరుగనుంది. మహా ప్రదర్శన, బహిరంగ సభ నేపథ్యంలో ఇప్పటికే విశాఖ నగరం ఎర్రజెండాలు, తోరణాలతో సుందరంగా ముస్తాబైంది. బహిరంగ సభకు ఉత్తరాంధ్ర జిల్లాలు, విశాఖ నగరం సహా రాష్ట్రం, దేశంలోని పలు ప్రాంతాల నుంచి జనం భారీగా తరలివస్తున్నారు. వారినుద్దేశించి సభలో సిఐటియు అఖిల భారత నాయకత్వం మాట్లాడనుంది. పోరాటాలకు దిశానిర్దేశం చేయనుంది.

ఎగిసి పడుతున్న మంటలు, దట్టమైన పొగ

ఎస్‌విఎస్ కెమికల్ ఇండస్ట్రీలో అగ్ని ప్రమాదం

భయంతో కార్మికుల పరుగులు

వార్త మెయిన్ 2లో..

రికార్డు స్థాయిలో శిక్షలు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ : నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మార్గదర్శకత్వంలో గతేడాది కాలంలో 2024 జూన్ 12 నుండి ఇప్పటి వరకు విశాఖ పోలీసులు రికార్డు స్థాయిలో 69 కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేసినట్లు ఇన్‌ఛార్జి జాయింట్ పోలీసు కమిషనర్ డి.మేరీ ప్రశాంతి తెలిపారు. శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ శిక్షల్లో అత్యంత కఠినమైన మరణ శిక్ష నుండి జీవిత ఖైదు వరకు పలు కీలక తీర్పులు ఉన్నాయని చెప్పారు. అందులో ఒక కేసులో మరణ శిక్ష, రెండు కేసుల్లో మరణించే వరకు జీవిత ఖైదు, 10 కేసుల్లో జీవిత ఖైదు, 15 కేసుల్లో 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 25 ఏళ్లు, పదేళ్లు, ఏడేళ్ల కఠిన శిక్షలు పడిన కేసులు మరికొన్ని ఉన్నాయని తెలిపారు.

ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి : జెసి

▶ వార్త 2లో..

మాస్టర్ ప్లాన్ రోడ్ల అడ్డంకులు తొలగించండి

▶ వార్త 3లో..

అద్దె చెల్లించలేదని సచివాలయానికి తాళాలు

▶ వార్త 12లో..

విశాఖలో భారీ క్రిప్టో ఎంఎల్ఎం మోసం

నలుగురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ

క్రిప్టో కరెన్సీ ముసుగులో సాగుతున్న మరో భారీ ఆర్థిక కుంభకోణాన్ని విశాఖపట్నం సైబర్ క్రైం పోలీసులు ఛేదించారు. అధిక లాభాలు, గ్యారెంటీ రిటర్న్ అంటూ సామాన్యులను ఊరించిన ఒక మల్టీ లెవెల్ మార్కెటింగ్ ముఠా గుట్టును పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి బృందం రట్టు చేసింది. ఈ కేసుకు సంబంధించి కీలకమైన స్టార్ రేటింగ్ నిర్వాహకులను అరెస్టు చేసినట్లు సిపి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిపి కథనం ప్రకారం... నిందితులు పలు పేర్లతో వివిధ క్రిప్టో టోకెన్లను సృష్టించి ప్రజల్లోకి తీసుకెళ్లారు. 50 డాలర్ల నుండి 10వేలు డాలర్ల వరకు పెట్టుబడి పెడితే రోజుకు 0.4 శాతం వడ్డీ ఇస్తామని, అది కూడా 500 రోజుల పాటు నిరంతరం చెల్లిస్తామని నమ్మబలికారు. అయితే ఇందులో ఎటువంటి వాస్తవ వ్యాపారం లేదు. కేవలం కొత్తగా చేరే సభ్యుల డబ్బును పాతవారికి కమీషన్ల రూపంలో పంచుతూ పోంజీ తరహాలో ఈ వ్యవస్థను నడిపించారు. ఒక పేరుతో మోసం బయటపడుతుందని తెలిసినప్పుడల్లా నిందితులు తెలివిగా టోకెన్ పేరును మార్చేవారు. మొదట యుటిఎం అని, ఆ తరువాత యుబిట్, అనంతరం ఉల్ట్రవేర్స్, చివరిగా ఎంఎంఎంసి అని పేర్లు మారుస్తూ పెట్టుబడిదారులను గందరగోళానికి గురి చేశారు. కేవలం రిఫరల్ కమీషన్ల ద్వారా 50 స్థాయిల వరకు చైన్ సిస్టమ్ నడిపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఎక్కువ మందిని చేర్చిన వారికే స్టార్ రేటింగ్ హోదాలతో పాటు విదేశీ ట్రిప్పులు, లగ్జరీ కార్లు, విల్లాల వంటి ఆశలు చూపారు. ఈ కేసులో అత్యంత సాంకేతిక నైపుణ్యంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నలుగురు ప్రధాన నిందితులైన నాగిరెడ్డి సుధీర్ నాయుడు, గురాల శ్రీకాంత్, మంగి సోమరాజు, అల్లిపిల్లి వెంకట రమేష్‌బాబులను అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి భారీ సంఖ్యలో యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్లు సేఫ్‌పాల్, బైనాన్స్ వంటి క్రిప్టో వాలెట్ వివరాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టుకు తరలించగా, జడ్జి 13 రోజుల జుడీషియల్ రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

జివిఎంసిలో నిబంధనలకు పాతర

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జివిఎంసిలో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని వైసిపి లీగల్ సెల్ సీనియర్ న్యాయవాది పాకా సత్యనారాయణ ఆరోపించారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తన అనుయాయులకు పదవులను కట్టబెట్టడంలో మేయర్ నిస్సిగ్గుగా వ్యవహరించారని విమర్శించారు. మున్సిపల్ చట్టాన్ని ఖాతరు చేయకుండా తమకు ఇష్టమైన వారిని స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమించడం సరికాదన్నారు. జివిఎంసి స్టాండింగ్ కౌన్సిల్ నియామకంలో నిబంధనలకు పాతర వేయడంపై ఛాలెంజ్ చేస్తూ హైకోర్టులో రిట్ పిటీషన్ వేసినట్లు చెప్పారు. కోర్టులో కేసు ఉండగా ఇటువంటి నియామకాలు అడ్డుకోవలసిన కమిషనర్ దానికి అనుకూలంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నియామకాన్ని అడ్డుకుంటామన్నారు. అవసరమైతే ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమం చేపడుతామని తెలిపారు. స్టాండింగ్ కౌన్సిల్‌లో ఎస్సీలకు, ఓసి మహిళలకు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

లిటిల్ మిస్టర్, మిస్ సౌత్ ఇండియా పోటీల్లో

విశాఖ చిన్నారుల విజయం

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన లిటిల్ మిస్టర్ మిస్ సౌత్ ఇండియా -2025 పోటీల్లో విశాఖ నగరానికి చెందిన చిన్నారులు ఘన విజయం సాధించారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విజేతలైన చిన్నారుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హైదరాబాద్ కార్యక్రమాన్ని బిగ్ బాస్ సీజన్-2 విజేత కౌశల్ ముండా, నీలిమా కలిసి నిర్వహించారని తెలిపారు. వివిధ విభాగాలుగా పోటీలు నిర్వహించగా, ఒక్కో విభాగంలో 100కు పైగా పోటీదారులు పాల్గొనగా, సెల్ఫ్ ఇంట్రడక్షన్, ఆత్మవిశ్వాసంతో కూడిన రాంప్ వాక్, టాలెంట్ రౌండ్, ప్రశ్నోత్తర రౌండ్ల ద్వారా ఎంపికలు జరిగాయని తెలిపారు. విశాఖ నుండి దీక్ష టీన్ మిస్ సౌత్ ఇండియాగా, ఆర్.దివ్జిత్ జూనియర్ మిస్టర్ సౌత్ ఇండియాగా, కె.యువవర్మ లిటిల్ మిస్టర్ సౌత్ ఇండియాగా, నందన్ తేజ్ టీన్ మిస్టర్ సౌత్ ఇండియా సెకండ్ రన్నర్ అప్‌గా విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త ఉషా కిరణ్ పాల్గొని చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు.

వేలం ప్రకటన
మహారాజశ్రీ చోడవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.2/2025 O.S.220/2022

బుగత రమణ ...DHr/వాది
వేపాడ నరసింహనాయుడు
...JDr/ప్రతివాది

ప్రజలు యావన్మందికి యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై JDrకి చెందిన యీ దిగువ షెడ్యూలు దాఖల ఆస్థిని 2026వ సంవత్సరం జనవరి నెల 20వ తేదీన ఉదయం గం॥ 10.30ని॥ నుండి సాయంత్రం గం॥ 5.00ని॥ మధ్యలో పై నెంబరు డిక్రీ బాకీ రాబట్టికోరి పై కోర్టులో వేలం వేయబడును. కావున సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు పైన తెలిపిన తేదీన పై కోర్టులో ఉదయం గం॥ 10.30ని॥లకు హాజరయి వేలంపాటలో పాల్గొనవలసిందిగా యిందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం వాకపల్లి గ్రామంలో సర్వే నెం 34/9రులో చేరిన య 0.80ట్లు విస్తీర్ణం గల భూమికి హద్దులు
తూర్పు : కొత్త చెరువు, గవిరెడ్డి సత్యం, దాసరి శ్రీరాం వగైరాల భూమి
దక్షిణం : సబ్బవరపు అప్పలనాయుడు, కొత్త చెరువు
పడమర : సబ్బవరపు నూకి నాయుడు, కృష్ణ వగైరాల భూమి
ఉత్తరం : దొగ్గ అప్పలనాయుడు, కొఠాన నాయుడుబాబు వగైరాల భూమి
DHr విలువ:- 50,000/-
Amin విలువ:- 36,00,000/-
గమనిక : పై వేలంపాటకి సంబంధించి ఎవ్వరికైననూ, ఎటువంటి సందేహములు యున్న యెడల పై కోర్టులో గాని, DHr తరపు అడ్వకేట్ గారిని సంప్రదించవలెను.

చోడవరం **కె.డేవిడ్,** అడ్వకేట్,
తేది. 02.01.2026 సెల్ : 9440011690

రేపు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాలలో ఈ నెల 5న తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా మెయింటెనెన్స్ విభాగం పర్యవేక్షక ఇంజనీరు పల్లంరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవీఎంసీ నరవ నీటి శుద్ధి కేంద్రం పైపులైన్లపై ఫ్లో మీటర్స్ అమర్చుట, నీటి శుద్ధి కేంద్రం మరమ్మతులు చేయు నిమిత్తం సోమవారం ఉదయం 9 గంటల నుండి మంగళవారం ఉదయం 9 గంటల వరకు తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. జీవీఎంసీ 8వ వార్డు నుంచి 11వ వార్డుల పరిధిలోని ఆరిలోవ, తాటిచెట్లపాలెం, ఎండాడ, మధురవాడ, 12వ వార్డు నుంచి 27వ వార్డుల పరిధిలోని పాత వెంకోజిపాలెం ప్రాంతాలు, 28వ వార్డు నుంచి 39వ వార్డుల పరిధిలోని దసపల్లా హిల్స్, సాలిపేట, అల్లిపురం ప్రాంతాలు, 41వ వార్డు నుంచి 57వ వార్డుల పరిధిలోని రైల్వే న్యూ కాలనీ, అక్కయ్యపాలెం ప్రాంతాలు, పెందుర్తి జోన్ పరిధిలోని శ్రీరామనగర్, శ్రీనుబాబునగర్, అజంతా పార్క్, టైలర్స్ కాలనీ, వుడా కాలనీ, పవర్ ఆఫీస్ ఎదురుగా, ఆర్ఆర్‌వి.పురం రజక కాలనీ తదితర ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. దీనికి ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు. అత్యవసరమైన ప్రదేశాల్లో నీటి ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరా చేయబడుతుందని, నీటి ట్యాంకరు ద్వారా నీరు కావలసిన ప్రజలు టిఎస్ఆర్ ఎఇ-8297652049, బ్లాక్7 ఎఇ-9494915740, ఎండాడ ఎఇ 6309860485, బ్లాక్22 ఎఇ 9848308813 నెంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి

జెసి మయూర్ అశోక్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) అమలును మరింత పటిష్టం చేయాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో సివిల్ సప్లై శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జనవరి నెలకు సంబంధించిన చెక్కి గోధమ పిండి పంపిణీపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరుకులను సమయానికి లిఫ్టింగ్ చేసి రేషన్ కార్డుదారులకు న్యాయబద్ధంగా, సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. పిడిఎస్ సరుకులు పంపిణీలో ఎక్కడైనా దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ కార్డుదారుల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సరుకుల రవాణా సమయంలో చెక్ పోస్టుల నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టి అక్రమ తరలింపులకు అవకాశం లేకుండా పర్యవేక్షణ పెంచాలన్నారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి భాస్కరరావు, డిప్యూటీ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ సప్లై ఆఫీసర్లు, చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు, మండలస్థాయి గోదాం ఇన్‌చార్జులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

IN HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR JUDGE AT BHEEMUNIPATNAM
EP No : 86/2023 in O.S. 552/2022

Between :
Bugatha Appalanaidu ...DHR/Plaintiff
And :
Arugula Mani ...JDR/Defendant

NOTICE

JDR :
Arugula Mani S/o Venkata Rao, Hindu, aged 48 years, Steel Plant Employee, Gajuwaka, Visakhapatnam Dist.

NOTICE

ఇందుమూలంగా మీకు **(JDR)** తెలియజేయునది ఏమనగా పై దావాలో అనగా EP No : 86/2023 లో DHR/వాది గారు మీ దగ్గర నుంచి EP మొత్తంను, మీ జీతం (Salary)ను attachment చేసి వసూళ్ళు చేయమని పై EP No : 86/2023 ను మీ పై కోర్టులో వేసివున్నారు. సదరు Execution Petition అమలు తాలుకా వాయిదా తేది : 20-01-2026న న పై కోర్టులో మీ హాజరు నిమిత్తమైవున్నది. కావున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై తేదీన అనగా **20-01-2026న, ఉదయం : 10.30 గం.లకు** పై కోర్టులో హాజరు అయ్యి, మీ తరపున వాదనను దాఖలు చేసుకోవలెను. లేనిచో మీ పరోక్షంలో మీపై కోర్టు వారు తగు Orders జారీ చేయుదురు అని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

M.V.PARVATEESAM
వాది(DHR) తరపున న్యాయవాది.
#11-30-21, Subash Road,
భీమునిపట్నం Bheemunipatnam-531163.
తేది: 03.01.2026 Cell : 9849652677

IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
E.P.NO.64/2025 IN D.R.NO. 47/2012

BETWEEN:
M/s.MARGADARSI CHIT FUND PVT. LTD., SEETHAMMAPETA BRANCH, VISAKHAPATNAM-16.
...DECREE HOLDER
AND
Mr.D.GOPALA KRISHNA & 4 OTHERS
... JUDGEMENT DEBTORS

TO
2nd JDR : Mr.MEGHAM KRISHNA MURTHY, S/o.VENKATA RAJU, Hindu, a/a.57 years, W/as. Senior Chargeman, E.No.109089, WRM Department, Visakhapatnam Steel Plant, Visakhapatnam - 530 031.

NOTICE
Under Order 21 Rule 46 of the Code of Civil Procedure

Please take notice that the above E.P was filed against you for recovery of E.P. amount and the same is posted to **22-01-2026** for your appearance Before the Honourable Court **at 10:30 AM,** if you fail to attend before the Honourable Court on that day the matter will be heard and decided exparte.

BY THE ORDER OF THE COURT
HG: 22-01-2026 **P.P.S.ADVOCATES, Y.SUJATHA, P.MURALI GOPAL, J.V.PREM SAI,** ADVOCATES
D.No.49-19-20, LALITHA NAGAR, VISAKHAPATNAM-530 016.
CELL: 9848320248.

IN THE HON'BLE COURT OF THE IV ADDL.DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.126/2021

Between:
Jaldu Kasi Visweswara Rao(Decsd.) & 7 others ...Plaintiffs
And
Mandala Venkata Bhaskara Rao & 3 others ...Defendants

SUMMONS

To,
Defendant No.1:
Mandala Venkata Bhaskara Rao, S/o. Jaya Syamala Rao, R/at Flat No.106, Subha Arcade, Srinagar, Near Rama Talkies, Visakhapatnam-16.

Whereas the plaintiffs herein filed the above suit O.S.126/2021 for grant of perceptual injunction restraining the defendants their men, servants and agents from ever interfering with the plaintiffs, peaceful possession and enjoyment of the plaint schedule property and other reliefs. The matter stands posted to **22-01-2026** for your appearance in the above Court. You are therefore required to appear before the Hon'ble Court personally or through your Advocate by **10:30 A.M.,** on **22-01-2026,** failing which the matter will be decided in your absence basing on the material available before the Court.

(M.RAMDAS),
Advocate
Seethammadhara NE.,
Visakhapatnam-16

పాసుపోర్ట్ పోయింది

నా పేరు షేక్ అబ్దుల్ అహ్మద్ తండ్రి పేరు సత్తార్ సాహెబ్ షేక్ వయస్సు 25 సంవత్సరాలు నా పాస్‌పోర్ట్ నెం. 58813602 నేను వమ్మవరం నుంచి అడ్డురోడ్డు వెళ్తుండగా దారి మధ్యలో 28/12/2025 న నా పాస్‌పోర్ట్ పడిపోయింది.

షేక్ అబ్దుల్ అహ్మద్, తండ్రి సత్తార్ సాహెబ్ షేక్
డోర్ నెం : **6-4/1,** వమ్మవరం గ్రామం,
ఎస్.రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా,
పిన్‌కోడ్ : **531060,** ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ నెంబరు : **7287008812**

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
E.P.No. 10 / 2024 in D.R.No. 306 / 2019

Between:
Margadarsi Chit Fund Pvt Ltd., Seethammapeta Branch, VSP-16
. . . **Decree Holder**
And: Mr. L.SRINIVAS & 5 Others . . . **Judgement Debtors**

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ + వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్థిని తేది: వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తేది:21-01-2026 ఉదయం గం. 10.30 ని॥ల నుండి సా॥ 5.00 గం॥ల** మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తిగల వారు పైతేదీన, పై తెలిపిన శ్రీకోర్టువారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

S.No.	ITEMS	Amount
1.	Mojonert Kundham Necklace (1 item)	17,680.00
2.	Kundan Haram with Earrings (1 Item)	4,680.00
3.	Kundan Bridal Set with Earrings with Thikani (1 Item)	8,850.00
4.	Jadhu Kundan Necklace (1 Item)	8,200.00
5.	Jadhu Kundan Necklace with Earrings (1 Item)	3,160.00
6.	Jadhu Kundan with Pearl Necklace Set (1 Item)	8,080.00
7.	Kundan with Pearl Neckset with Earrings (1 Item)	11,350.00
8.	Dasavatharam Neckset with Earrings (1 Item)	3,200.00
9.	Pearl Neckset with Earrings (1 Item)	4,900.00
10.	Ram Parivar Haram Earrings (1 Item)	2,800.00
11.	GJ Pearls Haram with Earrings Silver Haram (1 Item)	4,080.00
12.	Silver Necklace with Earrings (1 Item)	3,120.00
13.	Ram Parivar Haram with Earrings (1 Item)	4,200.00
14.	Sri Krishna Haram with Jadhu Kundan Earrings (1 Item)	5,480.00
15.	Pearls Haram with Earrings (1 Item)	8,200.00
16.	Rice beads with Jadhu Kundhan (1 Item)	4,800.00
17.	Lakshmi Devi Haram with Earrings (1 Item)	2,040.00
18.	Kudan Jada (1 Item)	8,650.00
19.	Kundan Bangles Set	3,440.00
20.	Jadhu Kundan Bangles Set	4,080.00
21.	Jadhu Kundan Bangles Set	3,480.00
22.	Mojo Kundan Bangles Set	3,750.00
23.	Mojo Kundan Bangles Set	3,650.00
24.	Gold Kundan Kadiyam Set	3,200.00
25.	Teddy Bear Packing (1 Item)	1,499.00
26.	Teddy Bears Packing (1 Item)	1,499.00
27.	Teddy Bears (6 Items) (1) Rs.1,199/- (2) Rs.899/- (3) Rs. 999/- (4) Rs. 699/- (5) Rs.1,499/- (6) Rs.1,499/-	6,794.00
28.	Battery Dolls (4 Items)	3,996.00
29.	Ladies Readymade Dress Materials (10 Items) (1) Rs.4,225/- (2) Rs.3,199/- (3) Rs.3,999/- (4) Rs.3,199/- (5) Rs.4,129/- (6) Rs.2,375/- (7) Rs.2,999/- (8) Rs.2,875/- (9) Rs. 1,899/- (10) Rs. 3,199/-	32,098.00
30.	Vaddanam (2 Items) (1) Rs. 2,499/- (2) Rs. 2,350/-	4,890.00
	Total	**Rs. 1,85,805.00**

షెడ్యూలు దాఖలా Decree Holder వర్గాన్ని యొక్క ఆధీనములోనే ఉన్నవి

భీమునిపట్నం
తేది: 02-01-2026

PPS ASSOCIATES,
P MURALI GOPAL, Y SUJATHA, J.V.PREMA SAI,
ADVOCATES, D.NO.49-19-20, LALITHANAGAR,
VISAKHAPATNAM - 550 016.
Cell: 98483 20248, 97018 62649, 98486 95558.

BEFORE THE HONURBLE COURT OF THE PRINCIPAL JUNIIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
E.P. NO.54/2023 IN O.S.NO. 900/2023

BETWEEN:
MARNI SRINIVASARAO
, ... D.Hr/plaintiff,
AND:
Y. SOWJANYA, J.Dr/Defendant,

PROERTY PUBLIC AUCTION NOTICE

All the public informed that the below mentioned schedule property under public auction conducted in open court i.e., Principal Junior Civil Judge at Bheemunipatnam, on 20-01-2026 at 10:30am, so all the public who have interested to participate in public auction, have appear before the above mentioned Hon'ble court and participated as per their wish.

SCHEDULE PROPERTY

All that the site measuring 58.08 Sq.yrds, being undivided and specified share out of total extent f 6201 Sq.yrds, together with Flat No. 507 in 4th floor with a total buildup area. 1005 Sft., (including Common areas) bearing D.No. 2-98/4/86, 4F-B-507. Municipal Assessment No. 1086056060, Electricity Service No.116597M024 and one car parking in stilt floor, B Block, of M V V Enclave, covered by Patta No's 583 &533, S.No. 281,281/3P and 281/14 of Madhurawada Village. Within the limits of Visakhapatnam Municipal Corporation area and Madhurawada SRO, Visakhapatnam district., and flat no. 507 4th floor bounded as follows :-
EAST : Setback Space
SOUTH : Open Space and Flat No. 509
WEST : Entrance and Corridor
NORTH : Stair Case and Flat no. 505

N.VENU GOPALA RAO,
Advocate, Visakhapatnam
PH: 9966361780.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
S.O.P. No.22/2025

Between:
Matha Arun Teresa ...Petitioner
And:
Superintendent of Police, Alluri Sitararamaraju District (ASR District), Paderu ...Respondent

GENERAL NOTICE

The Public in general are hereby informed that the above named petitioner filed the above Petition to issue Succession Certificate in her favour enabling her to receive the death benefits of the deceased by name MATHA JAGAN MOHAN RAO from the Respondent i.e., the Superintendent of Police, Alluri Sitaramaraju District, Paderu and the above matter stands posted on 20-01-2026. Therefore, the Public in General are hereby informed that any of any one having objections in the above matter, please appear before the above Honourable Court on **20-01-2026 at 10.30 a.m.** either in person or through an Advocate and intimate the objections. If any failing which the matter will be decided exparte in your absence as per law.

(The above General Notice as per the Orders of the HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM)

S.RAMAMURTY NAIDU, Advocate
Visakhapatnam. Cell : 9393112664

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT RAJAM.
A.S.14/2024.

Between:
1) Shankarlal Sharma and 4 others.
......Appellants.
And:
1) Nattala Apparao and others.
......Respondents.

To,
R-7: Gorle Eswaramma, W/o Pentayya, Near Ramalayam, Isukathota, Visakhaptanam Town and Districrt.

APPEAL NOTICE

Please take notice that the above appeal filed by the appellants against you against the judgement and decree order passed in A.S.14/2024 on the court of Senior Civil Judge Court, Rajam, which stands posted to **29-01-2026** for your appearance and notice to you. So you pleased attend on the said date at about **10-30 A.M.,** before the above court by personally or through your agent, otherwise the matter will be decided in your absence.

CHIGURUPALLI RAMA MOHAN
ADVOCATE,
SRIKAKULAM DISTRICT.
CELL: 9440116221, 8341023288.

మాస్టర్ ప్లాన్ రోడ్ల అడ్డంకులు తొలగించండి

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

మాస్టర్ ప్లాన్ రహదారిపై కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మధురవాడ : శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న మాస్టర్ ప్లాన్ రోడ్ల సమస్యకు ఉన్న అడ్డంకులను తొలగించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. శనివారం ఆయన జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, ఉన్నతాధికారులతో కలిసి మధురవాడ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. రోడ్ల పరిస్థితిని చూసి ఆయన అసహనం వ్యక్తం చేశారు. మూడు కీలక రోడ్లను పరిశీలించి, అక్కడ ఎదురవుతున్న అడ్డంకులను గుర్తించారు. రేవళ్లపాలెం రోడ్డు టిడిఆర్ బాండ్ల జారీలో జివిఎంసి చేసిన జాప్యం వల్ల భూ యజమానులు కోర్టును ఆశ్రయించారని, అందుకే పనులు నిలిచిపోయాయని గుర్తించారు. నవోదయ మాస్టర్ ప్లాన్ రోడ్డు గతంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమి చేతులు మారడం, ప్రస్తుతం ఆ భూమి 22 ఎ పరిధిలో ఉండటంతో యజమానులు టిడిఆర్ కోరుతూ కోర్టుకు వెళ్లడంపై చర్చించారు. సాయిప్రియ మాస్టర్ ప్లాన్ రోడ్డు, చంద్రంపాలెం వద్ద కలిసే ఈ రోడ్డు మార్గంలో దివీస్ సంస్థకు చెందిన భూమి ఉండటంతో పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ?ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న నగరానికి మాస్టర్ ప్లాన్ రోడ్లు అత్యంత కీలకమని, టిడిఆర్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. ఏళ్ల తరబడి సాగుతున్న జాప్యంపై అధికారులను ప్రశ్నించారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని సిబ్బందిని కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. పర్యటనలో జివిఎంసి డిసిపి హరిదాస్, ఎసిపి సహనబ్ శాస్త్రి, జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు, సర్వేయర్ ప్రభాకర్, ఎఇ శాంతిరాజు, టిడిపి నాయకులు చిక్కాల విజయబాబు, మొల్లి లక్ష్మణరావు, గరే గురునాథ్, నాగోతి సత్యనారాయణ, కానూరి అచ్యుతరావు, రెడ్డి సత్యనారాయణ, నాగోతి వెంకట్రావు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ, మాక్స్ మహిళా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీని, అనంతరం నిర్వహించనున్న ప్రజా సమావేశాన్ని విజయవంతం చేయాలని సంస్థ ఇన్‌ఛార్జి నిర్మల మాధ్యూ పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే అంశంతో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆరిలోవ కాలనీ చివరి బస్టాపు నుంచి తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం 3 గంటలకు తోటగరువు హైస్కూలు మైదానంలో ప్రజా సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు ఈ సమావేశానికి ప్రధాన అతిథిగా నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి, గౌరవ అతిథులుగా సెయింట్ ఆన్స్ సొసైటీ అధ్యక్షులు సిస్టర్ సాండ్రినా, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రాజన్‌కుమార్ పాల్గొని తమ సందేశాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు పుష్ కార్ట్‌లు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు పరిధి పారిశుధ్య కార్మికులకు శనివారం పుష్ కార్ట్‌లను ఆరిలోవ కాలనీ వార్డు శానిటరీ కార్యాలయం వద్ద కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, జోనల్ కమిషనర్ శివప్రసాద్ అందజేశారు. అంతక ముందు వారు సమీపంలో ఉన్న అన్నా క్యాంటీనును వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొత్రకండ ధర్మారావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, తెలుగు యువత అధ్యక్షులు వడిసెల శ్రీను, నాయకులు యల్లమిల్లి సురేష్, శానిటరీ సూపర్‌వైజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప వేదిక విద్యార్థి విభాగం జాతీయ ఉపాధ్యక్షులుగా బొద్దపు బంగారాజు

ప్రజాశక్తి -ఆనందపురం: ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామానికి చెందిన బొద్దపు బంగారాజును ప్రజాసంకల్ప వేదిక విద్యార్థి విభాగం జాతీయ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ వేదిక జాతీయ అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. బంగారాజు గత పది సంవత్సరాలుగా పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా కొనసాగుతూ విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా బంగారాజు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రజాసంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరే రంగసాయిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాసంకల్ప వేదికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లానని, విద్యార్థుల కోసం మరింత సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. ప్రజాసంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌ఛార్జి జక్కు నరసింహమూర్తికి, సహకరిస్తున్న ప్రజాసంకల్ప వేదిక కుటుంబ సభ్యులకు, కుటుంబ సభ్యులకు, వృక్షా ఫౌండేషన్ అధినేత కాకర సురేష్ కుమార్‌కు, మేము సైతం వ్యవస్థాపకులు అక్కిరెడ్డి దేవుడు బాబుకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేడు హైకోర్టు న్యాయమూర్తులు రాక

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతి నుండి పలువురు న్యాయమూర్తులు ఆదివారం విశాఖ నగరానికి రానున్నారు. విశాఖపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే కీర్తిశేషులు సీనియర్ న్యాయవాది ఎంకె.సీతారామయ్య ఫొటో ఆవిష్కరణ సభలో పాల్గొంటారు. ముఖ్య అతిథులుగా జస్టిస్ చీకటి మానవేంద్రరాయ్, బట్టు దేవానంద్, చీమలపాటి రవి, బి.శ్రీనివాస్, టి.మల్లికార్జునరావు, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి, వి.గోపాలకృష్ణ హరిహరనాథశర్మ, గేదెల తుహిన్‌కుమార్, విశిష్ట అతిథులుగా విశ్రాంతి న్యాయమూర్తులు జస్టిస్ డివిఎస్ఎస్.సోమయాజులు, కృపాసాగర్ హాజరుకానున్నారు. న్యాయమూర్తి ఎంకె.సీతారామయ్య సుదీర్ఘకాలం న్యాయవాదుల సంఘంలో విధులు నిర్వర్తించారు. పలుమార్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగాను, కార్యదర్శి గాను పనిచేశారు. ప్రస్తుతం ఆయన పెద్ద కుమారుడు ఎంకె.శ్రీనివాస్ న్యాయవాదుల సంఘానికి అధ్యక్షులుగా ఉన్నారు

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న నవ్య చేతన మహిళా సంఘం నాయకులు

ప్రజాశక్తి -యంత్రాంగం

సావిత్రిబాయి పూలే జయంతిని విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల శనివారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సావిత్రిబాయి పూలే భారతదేశ మహిళా విద్యకు ఆద్యురాలని, బాలికల విద్య కోసం అనేక అవరోధాలను ఎదుర్కొని పోరాడిన మహనీయురాలు అని పలువురు కొనియాడారు.

ఆనందపురం : మండలంలోని పెద్దిపాలెం గ్రామంలోఒఎస్‌జి ఫౌండేషన్ సభ్యులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి శివ దళాయి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఆలోచనలు నేటితరానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ ఆమె బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లావేటి జగన్, గోవింద్, లావణ్య, శంకర్, పోలిరాజు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల మైక్రోస్కోప్ వితరణ

సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల 2003-04 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రెండు మైక్రోస్కోపులను విరాళంగా అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘ సమన్వయకర్త జాన్ పాల్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు ,పాఠశాల ఎక్స్ అఫిషియో మెంబర్ కొట్యాడ సత్యమూర్తి, ఉపాధ్యాయులు వెన్ని భాస్కరరావు పాల్గొన్నారు.

ఆనందపురం జెడ్‌పి హైస్కూల్‌కు మైక్రోస్కోప్‌ను అందిస్తున్న పూర్వ విద్యార్థులు

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్‌లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా 'మహిళా సాధికారిత, సమానత్వం' అనే అంశాలపై ఛాత్రో పాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డైట్ వైస్ ప్రిన్సిపల్ జిజిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ, సమాజాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఛాత్రో పాధ్యాయులకు సూచించారు. కళాశాల అధ్యాపకులు అల్లా ఉద్దీన్, ఆనందరాజ్, వెంకటరమణ, ఉదయ్‌శేఖర్, వసుంధర తదితరులు పాల్గొన్నారు. మహిళల గౌరవం, సాధికారత కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు

గాజువాక : జివిఎంసి 72వ వార్డు పరిధి ఉడాకాలనీలో నవ్య చేతన మహిళా సేవా సంఘం అధ్యక్షులు అడిబోయిన లక్ష్మి ఆ ధ్వ ర్యం లో న సావిత్రిబాయి పూలే జ య ం తి ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి గాజువాక నియోజకవర్గం ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి, అప్పారావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

గాజువాక : జివిఎంసి 86వ వార్డు పరిధి రాసాలమ్మ కాలనీలో సావిత్రిబాయి పూలే జయంతిని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి నాయకులు ఎంబి.సత్యవతి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.అప్పారావు, ఎస్.రమేష్, షేక్ సుభాన్, చోడవరపు శంకర్ పాల్గొన్నారు.

లీగల్ : బీచ్ రోడ్డులోని గాయత్రీ విద్యా పరిషత్ ఎంఎల్‌బిటి పాఠశాలలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ సేవలు అందించిన మదిరె రమకు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.మధురవాణి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : సామాజిక నియమాలు, మత విశ్వాసాలు, సంప్రదాయాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేసిన, దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని, వైజాగ్ ఆర్కే బీచ్ రోడ్‌లో ఆమె విగ్రహం పెట్టాలని భారత నాస్తిక సమాజం జాతీయ సమన్వయ కర్త జె.రవి డిమాండ్ చేశారు. శనివారం సావిత్రి బాయి పూలే 195వ జయంతిని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర నాయకులు టి.శ్రీరామ మూర్తి, జిల్లా అధ్యక్షులు వై.నూకరాజు, రాంప్రభు, డి.విజ్ఞానంద్, శ్యామల, సునీత, పి. సత్యనారాయణ, ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : స్థానిక ఎఎంఎఎల్ కాలేజీలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కళాశాల గవర్నింగ్ బాడీ ప్రెసిడెంట్ శ్రీధరాల కృష్ణ, పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు (శ్రీను) పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జయబాబు సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను వివరించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ పి. అనురాధ, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ జె. సామ్రాజ్యం పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని పెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి డిఎస్ఎన్‌వి.ప్రసాద్, పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, శ్రీనివాసరావు, మహేశ్వరరావు, త్రినాధ్, జగన్, మనోహర్ పాల్గొన్నారు

గొలుగొండ: మండలంలోని పప్పుశెట్టిపాలెం అంగన్వాడీ కేంద్రంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పిఎల్.రమాకుమారి సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జి.రాధాకృష్ణ కుమార్తె అభిజ్ఞశ్రీ పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు స్మాల్ బుక్స్ కిట్, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అంగన్వాడి సిబ్బంది ఎన్.విజయకుమారి, సిహెచ్.చిన్నారి, వార్డు మెంబర్ కుంచా లక్ష్మి పాల్గొన్నారు.

నర్సీపట్నం రూరల్:మండలంలోని వేములపూడి పాఠశాలలో సిఐటియూ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ నాయకులు కె.ప్రసన్న సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు సావిత్రిబాయి చరిత్రను వివరించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరి, ట్రెజరర్ కేవి.సూర్యప్రభ ఆధ్వర్యంలో కూడా సావిత్రిబాయి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు కె.ప్రసన్న పాల్గొన్నారు.

నర్సీపట్నంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బిజెపి ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఆ పార్టీ ఇన్‌ఛార్జ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కిల్లాడ వెంకట సత్యనారాయణ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో బోళెం అప్పన్న దొర, శ్రీనివాసరావు, బోళెం శివ, గవిరెడ్డి త్రినాథ్, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రాజేశ్వరి, ఎం.సతీష్, పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలకు నోచని మల్కాపురం

సర్వే చేసి ఇవ్వాలని గ్రామస్తుల డిమాండ్

ప్రజాశక్తి -ములగాడ : పారిశ్రామిక ప్రాంతంలో మల్కాపురం ఏర్పడి సుమారు వందేళ్లు అవుతున్నా నేటికీ ఇళ్లకు పట్టాలు లేవు. మల్కాపురం గ్రామం 1927-1930లో ఏర్పాటైంది. ఆయిల్ పరిశ్రమల ఏర్పాటుకు పంట పొలాలు, నివాస స్థలాలు ఉన్న 800 ఎకరాలను అప్పట్లో పోర్టు ఆధ్వర్యాన భూ సేకరణ చేశారు. పాత మల్కాపురం, వాల్తాంపేట, చింతలపాలెం, తెప్పరేవు గ్రామాలకు చెందిన ప్రజలు పచ్చని పంట పొలాలను త్యాగం చేశారు. ప్రస్తుత కొత్త మల్కాపురం 1930-32లో బ్రిటిష్ గవర్నమెంట్ ఆర్‌డిఒ, తహశీల్దార్ నెంబర్ 78328తో 1930 నవంబర్ 28వ తేదీన 29.25 ఎకరాలతో సర్వే నెంబర్ 1 ద్వారా రిహాబిలిటేషన్ కాలనీగా లేఅవుట్ వేసి ఇచ్చారు. మొట్టమొదటి సారిగా విశాఖపట్నంలో కులాల ప్రాతిపదికగా కాలనీలను ఏర్పాటుచేశారు. దీంతో అప్పట్లో గ్రామ ప్రజలందరూ చిన్న చిన్న గుడిసెలు నిర్మించుకున్నారు. ప్రస్తుతం కుటుంబాలన్నీ వంశాభివృద్ధి చెందాయి. దీంతో అప్పుడు కేటాయించిన లే-అవుట్ సరిపోవడం లేదు. ఇప్పటికీ సరైన మౌలిక వసతులు లేవు. ఉపాధి లేదు. తదనంతర కాలంలో ఏర్పడిన కొండవాలు ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నా మల్కాపురం ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామంలో విద్య, వైద్యం, ఉపాధి, క్రీడా మైదానం తదితర వసతులకు నోచుకోలేదు. మల్కాపురం గ్రామంలో భూములు కోల్పోయిన ఎంతో మంది యువకులు ఐటిఐ, డిప్లమో, ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. పక్కన ఉన్న కోరమాండల్ కంపెనీ దాని చుట్టు పక్కల గ్రామాలను దత్తత తీసుకొని వసతులు కల్పిస్తోంది. ఆయిల్ పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన మల్కాపురంలో మాత్రం కనీస వసతులు కూడా లేవు.

మల్కాపురం గ్రామం పశ్చిమ నియోజకవర్గంలోని 61వ వార్డు పరిధిలో ఉంది. ఆయిల్ పరిశ్రమల ఏర్పాటు కోసం 1952/1953 సంవత్సరంలో మరోసారి సర్వే చేశారు. పూర్వ సర్వే ప్రకారం మల్కాపురం సర్వే నెంబర్ 1గా రిహాబిలిటేషన్ కాలనీగా గుర్తించి ఇచ్చారో, దాన్ని కొత్త సర్వే ద్వారా పోర్టు ల్యాండ్‌గా నమోదు చేశారు. దీంతో ఈ గ్రామం జివిఎంసి, రెవెన్యూ రికార్డుల్లో విశాఖపట్నం పోర్టు ట్రస్టు సర్వే నెంబర్ 1గా ఉంది. అప్పటి నుంచి మల్కాపురం గ్రామ ప్రజలకు రిజిస్ట్రేషన్లు జరగడంలేదు. ఆస్తుల పంపకాలు, లోన్లు పొందలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి కేటాయించిన 29.25 ఎకరాల భూమిని పోర్టు ట్రస్టు అధికారులు, జివిఎంసి అధికారుల ఆధ్వర్యాన వెంటనే రీ సర్వే చేయించి గ్రామ హద్దులను చూపించాలని మల్కాపురం గ్రామస్తులు కోరుతున్నారు.



మల్కాపురం గ్రామం మ్యాప్

ప్రజాప్రతినిధులు స్పందించాలి

మల్కాపురం గ్రామ సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలి. ఇంటి పట్టాలు లేక రుణాలు తీసుకోలేక పోతున్నారు. ఆస్తి పంపకాలు చేసుకోలేకపోతున్నారు. 1930లో సర్వేనెంబర్ (1) ద్వారా రిహాబిలిటేషన్ కాలనీగా లే-అవుట్లు వేసి ఇచ్చారు. అది ఇప్పుడు పోర్ట్ ల్యాండ్‌గా చూపిస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధి చొరవతో పోర్టు, జివిఎంసి అధికారులు స్పందించి గ్రామానికి చెందిన 29.25 ఎకరాల భూమిని రీ సర్వే చేసి సర్వేనెంబర్ (1)గా గుర్తించి పట్టాలు మంజూరు చేయాలి.

ఉరుకూటి బాబూరావు
మల్కాపురం గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి

అప్పన్నను దర్శించుకున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి- వేపగుంట : సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామిని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జితేంద్రకుమార్ సిన్హా శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. న్యాయమూర్తి దంపతులకు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావు సాదర స్వాగతం పలికారు. జితేంద్ర కుమార్ సిన్హా తొలుత కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అంతరాలయంలో శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. జస్టిస్ జితేంద్ర కుమార్ సిన్హాను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి పటాన్ని ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ధర్మేంద్ర

రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : రోడ్డు భద్రతలో భాగంగా జనవరి 1వ తేదీ నుంచి ప్రతి వాహనదారుడూ రోడ్డు భద్రతా ప్రమాణాలను, మోటారు వాహన చట్ట నిబంధలను ఖచ్చితంగా పాటించాలని ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ ధరేంద్ర స్పష్టంచేశారు. తెలిపారు. శనివారం ఉదయం ఆరిలోవ పోలీస్‌స్టేషన్ పరిధి జోడుగుళ్లపాలెం కూడలిలో ఆయన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. మోటారు వాహన చట్ట నిబంధనలను పాటించని వాహనదారులపై జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనాలను నడిపే వారు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకుంటే రూ.1035 జరిమానా విధించనున్నట్లు పేర్కొన్నారు దినిలో భాగంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్రవాహనాలు నడుపుతున్న సుమారు 25 మందికి రోడ్డు భద్రతా ప్రమాణాలు, మోటారు వాహన చట్ట నిబంధనలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించని వారికి వెంటనే హెల్మెట్లు కొనిపించారు

వేపగుంట : ద్విచక్ర వాహనం నడిపేవారు, వెనుక కూర్చున్న వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని గోపాలపట్నం సిఐ సురేష్‌కుమార్ తెలిపారు. సింహాచలం దరి గోసాల జంక్షన్ వద్ద హెల్మెట్ ధరించని వాహనదారులను ఆపి శనివారం కౌన్సెలింగ్ చేపట్టారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- ఆనందపురం : ప్రజాశక్తి 2026 కేలండర్‌ను శ్రీ మహలక్ష్మి కల్చర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ఆవిష్కరించారు. పాఠకులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వాస్తవాలను ప్రతిబింబించే, కష్టజీవుల పక్షాన నిలిచే ప్రజాశక్తి దినపత్రిక మరింత అభ్యున్నతి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదాన్ని నిజం చేస్తూ వాస్తవాలను ప్రచురించే నైజం ప్రజాశక్తికే ఉందన్నారు. కార్యక్రమంలో వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, మేము సైతం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కిరెడ్డి దేవుడుబాబు, కెజిబివి పాఠశాల చైర్మన్ కోరుకొండ శివాజీ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ తదితరులు

ప్రజా సమస్యలపై వినతుల స్వీకరణ

ప్రజాశక్తి-పెందుర్తి: పెందుర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గండి బాబ్జీ శనివారం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యలపై వినతులను స్వీకరించారు. పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను గండి బాబ్జీ దృష్టికి తీసుకొచ్చారు. రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, పెన్షన్లు, గృహాలు, విద్యుత్ తదితర సమస్యలపై ఫిర్యాదులు అందించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి పరిష్కారానికి కృషి చేస్తానని గండి బాబ్జీ హామీ ఇచ్చారు.

అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం, ప్రజలతో అనుసంధానానికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో 94వ కార్పొరేటర్ బల్ల శ్రీనివాసు, వార్డు టిడిపి అధ్యక్షులు చీర అప్పలరాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేష్, పార్టీ పెందుర్తి మండల అధ్యక్షులు కునిగంటి కనకరాజు, ఎఎంసి చైర్మన్ ఆవగడ్డ జ్యోతి, అప్పలనాయుడు, రెడ్డి నారాయణ రావు, దూది రమణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై వినతులు స్వీకరిస్తున్న గండి బాబ్జి

ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌లో 'విశాఖ' జయకేతనం

ప్రజాశక్తి- వేపగుంట : కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా మూడు రోజుల పాటు జరిగిన 'ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్‌'లో విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో పతకాలు సాధించారు. బాలికల విభాగం వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానం, బాలుర విభాగం వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానంలో కళాశాల విద్యార్థులు నిలిచారు. బాలికల 200 మీటర్ల పరుగులో కె.ధనలక్ష్మి బంగారు పతకం, బాలుర ట్రిపుల్ జంప్‌లో ఎస్.రాజేష్ సిల్వర్ మెడల్, బాలుర 200 మీటర్ల పరుగులో ఆర్.హర్షిత్‌కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివి.ప్రదీప్‌వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి.ప్రసాద్, ఎఒ సుబ్బరాజు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్లు ఎస్.కుశరాజు, ఎ.రాజేష్, మెకానికల్ విభాగం అధ్యాపకులు సతీష్ తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

టిటిడిలో భద్రతా వైఫల్యం : వైసిపి

ప్రజాశక్తి-సీతమ్మధార : తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)లో భద్రతా వైఫల్యం స్పష్టమవుతోందని వైసిపి ఐటి వింగ్ విశాఖ జిల్లా అధ్యక్షులు మెరువ గణేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టిటిడి పరిపాలనలో తీవ్ర నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు ఇటీవల మద్యం తాగిన ఒక వ్యక్తి గోవిందరాజు స్వామి ఆలయ గోపురంపైకి ఎక్కిన ఘటన దేశవ్యాప్తంగా భక్తులను కలచివేసిందని తెలిపారు. ఈ ఘటనను చూస్తే టిటిడిలో భద్రతా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని అర్థమవుతోందని పేర్కొన్నారు. టిటిడి చైర్మన్‌గా బిఆర్.నాయుడు బాధ్యతలు స్వీకరించిన నుంచి ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని ఆరోపించారు. తొక్కిసలాట ఘటనలో ఆరుగురు భక్తులు మృతి, టిటిడి గోశాలలో 100కి పైగా ఆవులు మృతి, తిరుమల కొండలపై మాంసాహారం తినడం వంటి అపచారాలు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. తిరుమల లాంటి పవిత్ర క్షేత్రంలో వరుసగా అవమానకర సంఘటనలు జరగడం పాలకుల వైఫల్యానికి ప్రత్యక్ష సాక్ష్యం అని విమర్శించారు. బిఆర్.నాయుడు తక్షణమే టిటిడి చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని, ఈ మొత్తం వ్యవహారానికి బాధ్యత వహిస్తూ దేవాదాయ శాఖ మంత్రి కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

నగరంలో ఆదివాసీ యువత సందడి

ప్రజాశక్తి-మధురవాడ : విశాఖలో జరిగిన 17వ జాతీయ గిరిజన యువజన సమ్మేళనంలో పాల్గొన్న ఆదివాసీ యువత నగరంలోని పలు కీలక విభాగాలను సందర్శించారు. భారత నావికాదళం, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖ రిఫైనరీ, ఎన్ఎస్‌టిఎల్, హెచ్‌పిసిఎల్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్, 198 సిఆర్‌పిఎఫ్ బెటాలియన్, ఐఎన్ఎస్ కురుసుర జలాంతర్గామి, యుద్ధ విమానం, హెలికాప్టర్ మ్యూజియం తదితరాలను సందర్శించారు. ముందుగా సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్నారు. శనివారం నౌక దళంలోని ఐఎన్ఎస్ మైసూర్ యుద్ధ నౌకను సందర్శించారు. నేవీ సిబ్బంది స్వాగతం పలికి వారికి నౌక గురించి వివరించారు.

దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-మధురవాడ : జిమ్సర్ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్న వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు వివిధ ప్రాంతాలలో రాత్రి సమయంలో తిరుగుతూ బిచ్చగాళ్లు, రోజు కూలీలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఏ రక్షణా లేకుండా బస్ షెల్టర్లు, రహదారుల పక్క వణికిపోతూ అవస్థలు పడుతున్న వారిని చూసిన విద్యార్థులు వందకు పైగా దుప్పట్లను కొనుగోలు చేసి శుక్ర, శనివారాలలో నగరమంతా తిరిగి అందజేశారు. జిమ్సర్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) తరపున చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సేవాభావాన్ని పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమణరావు అభినందించారు.

రగ్గులు పంపిణీ చేస్తున్న గీతం విద్యార్థులు

ప్రజాశక్తి
5
ఆదివారం 4 జనవరి 2026

డిపో వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న కార్మికులు (ఫైల్)

ఏదో ఉన్న ఊళ్లో కాస్తా కూస్తో డబ్బులు తెచ్చుకుని బతుకుతున్న హమాలీలకు ప్రభుత్వ షాక్ నిచ్చింది. ఎచ్చెర్లలోని ఇండియన్ మేడ్ లిక్కర్ (ఐఎంఎల్) డిపోను విడదీసి టెక్కలిలో కొత్తగా డిపో ఏర్పాటు చేస్తూ గతేడాది జూలై ఎనిమిదో తేదీన ఇచ్చిన సర్క్యులర్ వారికి శరాఘాతంగా మారింది. ప్రభుత్వ నిర్ణయంపై కార్మికులు తీవ్రంగా రగిలిపోయారు. తమ ఉపాధికి గండికొడుతున్న ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఎపి స్టేట్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ లోడ్ అండ్ అన్ లోడింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన కార్మికులు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వివిధ రూపాల్లో ఆందోళన సాగించారు.

ఐఎంఎల్ కార్మికుల అలుపెరగని పోరు

ఎచ్చెర్ల డిపోను విడదీస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టిన హమాలీలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో 1986లో అప్పటి ప్రభుత్వం దళితులకు చెందిన భూముల్లో యారక్ బాటిలింగ్ యూనిట్ ఏర్పాటు చేసింది. తమకు ఉపాధి దొరకుతుందని భావించి దాదాపు వంద దళిత కుటుంబాలు నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించాయి. ఇందులో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు చేసుకునేందుకు రోజువారి కూలీ ప్రాతిపదికన 80 మందికి పనికల్పించారు. అప్పటి నుంచి ఆ కుటుంబాలు దీనిపై ఆధారపడి బతుకుతున్నాయి. అప్పట్లో సారా తయారీ కేంద్రంగా ఉన్న ఆ కేంద్రం క్రమేణా ఎపి బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యాన ఐఎంఎల్ డిపోగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం దానినే విడగొట్టి టెక్కలిలో డిపో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ప్రభుత్వ సొంత గోడౌన్ ఉండగా అదనంగా అద్దె చెల్లించి టెక్కలిలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందంటూ కార్మికులు ఆందోళనలకు దిగారు. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ఆందోళనలను ఉధృతం చేశారు. డిపో ఎదుటే మోకాళ్లతో, పొర్లు దండాలతో నిరసనలు తెలిపారు. వామపక్షాల ఆధ్వర్యాన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి డిపో తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో కలెక్టరేట్ వద్ద కుటుంబాలతో నిరసన తెలిపారు.

డిపో తరలింపులో అధికార పార్టీ నేత హస్తం

ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపో తరలింపులో అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్యనేత హస్తముందని ఆరోపణలు వస్తున్నాయి. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో ఉన్న మద్యం షాపుల యజమానులకు ప్రయోజనం చేకూర్చడానికే టెక్కలిలో డిపో ఏర్పాటు చేస్తున్నారంటూ హమాలీలు అంటున్నారు. అదీగాక తన సొంత మనుషులకు చెందిన గోడౌన్‌కు అద్దెరూపంలో ప్రభుత్వం నుంచి డబ్బులు ఇప్పించడానికేనంటూ మరోపక్క ప్రచారం సాగుతోంది. టెక్కలిలో డిపో ఏర్పాటు చేస్తే తన నియోజకవర్గానికి చెందిన కొంతమంది మనుషులకు ఉపాధి కల్పించొచ్చనే ఆలోచనతోనే డిపో తరలించాలని చూస్తున్నారని హమాలీలు అంటున్నారు.

హమాలీల ఉపాధికి గండికి

ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోను విడదీసి టెక్కలిలో కొత్త డిపో ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపనుందన్న చర్చ నడుస్తోంది. ఎచ్చెర్లలో పనిచేస్తున్న కార్మికులకు రోజు వారి వచ్చే ఆదాయం సగానికి పడిపోనుంది. టెక్కలిలో ఏర్పాటు చేయనున్న డిపోలో తమలో కొంత మందికి పని కల్పించాలని డిమాండ్ చేస్తూ మరోసారి ఆందోళనలకు సిద్ధమవుతున్నారు.

డిసిఐ పరిరక్షణ ఉద్యమం చారిత్రాత్మకం

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యాన నిరసన తెలుపుతున్న ఉద్యోగులు (ఫైల్)

సిఐటియు పోరాటంతో ఆగిన ప్రయివేటీకరణ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) పరిరక్షణ పోరాటాన్ని చారిత్రాత్మకంగా చెప్పొచ్చు. 2018లో డిసిఐని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూటికి నూరు శాతం ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించింది. మొత్తం 1200 మంది ఉద్యోగుల్లో 1000 మంది సముద్రంలోని డ్రెడ్జింగ్ పనుల్లోనూ, 200 మంది పోర్టు ఆవరణలోగల డిసిఐ ఆఫీసులోనూ నాడు పనిచేసేవారు. అక్కడ సిఐటియు ఒక్కటే యూనియన్‌గా ఉంది. డిసిఐ ప్రైవేటీకరణ నిర్ణయం తదుపరి అక్కడ సిఐటియు ఏడాదిపాటు నిరంతర పోరాటం సాగించింది. రెండు లక్షల కరపత్రాలను విశాఖలోనే పంచి ప్రజలను చైతన్యవంతం చేసింది. డిసిఐ ప్రైవేటీకరణకు వ్యతిరేకమా ? అనుకూలమా ? అని బ్యాలెట్ నిర్వహించింది. నూటికి 99 శాతం మంది ప్రైవేటీకరణను వ్యతిరేకించారు. ఏడాది కాలం పాటు పోరాటాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో డిసిఐ ప్రైవేటీకరణ జరిగితే తమ భవిష్యత్ అంధకారం అవుతుందన్న ఆవేదనతో విజయనగరానికి చెందిన డిసిఐ ఉద్యోగి ఆత్మహత్యకు కూడా పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో డిసిఐ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు, మహిళా ఉద్యోగులు నిరసనలను తీవ్రం చేశారు.

పార్లమెంట్‌లో చర్చ

పార్లమెంట్‌లో ఈ సమస్యపై చర్చ నడిచింది. డిసిఐలో తక్కువ మంది ఉద్యోగులు, కార్మికులే అయినా పట్టుదలగా వారందరినీ సిఐటియు నిలబెట్టి పోరాటాన్ని సాగించింది. ప్రైవేట్ పరం అయితే సముద్రంపైనా, డ్రెడ్జింగ్ రంగంపైనా విదేశీ పట్టుపెరిగి దేశ రక్షణకే ప్రమాదం అని అందరికీ తెలియజెప్పింది. పోరాటం తీవ్రమవుతున్న దశలో తప్పనిసరి పరిస్థితుల్లో 2019 ఎన్నికలకు ముందు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ డిసిఐ ప్రైవేటీకరణను నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. ఆ తర్వాత డిసిఐ కేంద్ర కార్యాలయాన్ని సొంత భవనం విశాఖనగరంలోని హెచ్‌బి కాలనీలోకి మార్చడంతో ఉద్యోగులు, కార్మికుల్లో సంతోషంగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రైవేటీకరణ ప్రమాదం నుంచి బయటపడి వైజాగ్ పోర్టు ట్రస్ట్ ప్రధాన పర్యవేక్షణలో నూతన భవనంలో డిసిఐ 2021 నుంచీ కొనసాగుతోంది.

తొలి నుంచీ పోరాటాలే...

1991 నుంచి ప్రైవేటీకరణ, సరళీకరణ, గ్లోబలైజేషన్ (ఎల్‌పిజి) విధానాలపై నిరంతర సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్న ట్రేడ్ యూనియన్ సిఐటియు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా, షిప్‌యార్డు, బిహెచ్‌ఇఎల్, విశాఖ పోర్టు, జింక్ తదితర సంస్థల్లో ఈ సంఘం క్రియాశీలకంగా మడు దశాబ్దాలుగా ప్రైవేటీకరణపై పోరాడుతోంది. అడుగడుగునా ప్రభుత్వం నిర్బంధం విధిస్తున్నా ఎక్కడా వెరవలేదు. అదే ఆ సంఘాన్ని కార్మికుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిపింది.

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖపట్నం, అనకాపల్లి
ఆదివారం 4
జనవరి 2026

కదులుతున్న కార్మికులు

నేడు విశాఖలో సిఐటియు మహా ప్రదర్శన, బహిరంగ సభ ● ఉత్తరాంధ్రలో హోరెత్తిన ప్రచారం

ఈ నెల 4న విశాఖ నగరంలో జరిగే సిఐటియు మహా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలంటూ శనివారం ఉత్తరాంధ్రలో ప్రచారం హోరెత్తింది. ఈ సంఘం కార్యకర్తలు కార్మిక వాడల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలను ఆహ్వానించారు. బహిరంగ సభకు 'మేము సైతం' అంటూ అన్ని రంగాల కార్మికులూ కదులుతున్నారు. స్కీం వర్కర్లతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎవరికి వారే సొంత డబ్బులతో బస్సులను ఏర్పాటు చేసుకొని బహిరంగ సభకు తరలివెళ్లేందుకు సమాయత్తం అవుతున్నారు.

గాజువాకలో డప్పుల శబ్దం ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు

పార్వతీపురంలో ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు

మోసయ్యపేటలో బొట్టు పెట్టి బహిరంగసభకు ఆహ్వానిస్తున్న ఐద్వా నేతలు

విశాఖలో 'డప్పుల శబ్దం'

గాజువాక : సిఐటియు అఖిల భారత మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ కెవిపిఎస్, ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో డప్పుల శబ్దం పేరుతో పాత గాజువాకలో శనివారం కార్మిక మహా ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనను సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రాజేంద్రప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. పాత గాజువాక నుంచి బయలుదేరిన ప్రదర్శన కొత్త గాజువాక మీదుగా మళ్లీ పాత గాజువాక వరకు సాగింది. భారీ ఎత్తున డప్పులు మోగిస్తూ, ప్రదర్శన చేపట్టారు. అనంతరం జరిగిన సభలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎ.మాల్యాద్రి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కార్మికులకు హాని చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాసేలా ఉన్నాయని తెలిపారు. ఎపి డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి.ఆనందబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.రాంబాబు, సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, ఎం.శ్రీదేవి, ఎల్.బంగారునాయుడు, ఎ.లోకేశ్వరరావు, జి.అప్పారావు, ఇమ్మానుయేలు, ఎం.సరోజినీ, డి.అప్పారావు పాల్గొన్నారు.

పరవాడ : విశాఖ ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి మున్సిపల్ గ్రౌండ్ వరకు జరిగే కార్మిక మహా ప్రదర్శనను, మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలంటూ శనివారం పరవాడ మండలం తానాం, లంకెలపాలెం, పరవాడ, ఎన్‌టిపిసి, పసుపురపల్లి ప్రాంతాల్లో సిఐటియు నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనాలను చట్టబద్ధంగా అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పకడ్బందీగా అమలు చేయాలని, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రొంగలి కన్నం నాయుడు, జి.సన్యాసిరావు, పి.చిరంజీవి, సత్తిబాబు, తాతారావు, నక్షత్రం, వీరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మందస మండలం రైస్ మిల్లు కూడలి వద్ద ప్రచారం చేస్తున్న సిఐటియు నాయకులు

యలమంచిలిటౌన్ (అచ్యుతాపురం) : అచ్యుతాపురం మండలం, మోసయ్యపేట గ్రామంలో ఐద్వా నేతలు వినూత్నంగా ప్రచారం చేశారు. ఐద్వా కన్వీనర్ ఆర్.లక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి, బహిరంగకు రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో కడారి కాసులమ్మ, ఉష, అన్నపూర్ణ పాల్గొన్నారు.

రాంబిల్లిలో మాట్లాడుతున్న సిఐటియు నేత దేముడునాయుడు

యలమంచిలి టౌన్ (రాంబిల్లి) : రాంబిల్లి మండల కేంద్రంలోని కొబ్బరితోటలో సిఐటియు మండల కార్యదర్శి జి.దేముడు నాయుడు కార్మికులతో సమావేశమయ్యారు. విశాఖలో జరిగే కార్మిక మహా ప్రదర్శన, బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్మికులు పాల్గొన్నారు.

ములగాడ : ప్రజానాట్యమండలి మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో 60వ వార్డు పరిధిలో డప్పుల శబ్దం పేరుతో డప్పు కళాకారులు ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బి.ప్రసాద్, డి.రాము, బి.సూరిబాబు, కళాకారులు డి.సూరిబాబు, జె.రామారావు, కుమార్, బి.రాజు, బి.రాంబాబు, కె.రమణ, కె.శరత్ తదితరులు పాల్గొన్నారు.

60వ వార్డులో డప్పులు కొడుతూ ప్రచారం చేస్తున్న కార్మికులు

పార్వతీపురంటౌన్ : పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మన్యం జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ విశాఖపట్నం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మహా ప్రదర్శన ప్రారంభం కానుందని చెప్పారు. అనంతరం మున్సిపల్ స్టేడియం వద్ద బహిరంగ సభ జరగనుందని తెలిపారు. కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.సూరిబాబు, సిహెచ్.సింహాచలం, మామిడి శివ, శంకర్రావు, గంగరాజు, శ్రీను, గంగ్గేలు, ఇప్పలమ్మ, పాపులమ్మ, డ్రైవర్లు, మేస్త్రీలు పాల్గొన్నారు.

కొమరాడ : మండలంలో కూనేరు, రామభద్రపురం తదితర అంగన్వాడీ కేంద్రాల వద్ద చలో విశాఖ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కె.సాంబమూర్తి, అంగన్వాడీ యూనియన్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఆశా, అంగన్‌వాడీ, సిహెచ్‌డబ్ల్యులు, విఒఎలు, ఆటో కార్మికులు, మిడ్‌డే మీల్స్ వర్కర్లు, విఆర్‌ఎలు, గ్రీన్ అంబాసిడర్లు, గిరిజనులు, వ్యవసాయ కూలీలు, రైతులంతా ఆదివారం ఉదయం 6.30 గంటలకు గుమడ రైల్వే స్టేషన్‌కు చేరుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం: విశాఖలో ఆదివారం జరిగే సిఐటియు బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు మన్యం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు పిలుపునిచ్చారు. సీతానగరం మండలంలోని సూరంపేట వద్ద ఎఫ్‌సిఐ, సివిల్ సప్లై గోడౌన్ హమాలీ యూనియన్ కార్మిక సభ అధ్యక్షులు పిన్నింటి వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.ధనంజయ, వేణు మాట్లాడారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంటు దాసు, హమాలీ యూనియన్ నాయకులు సిరికి అప్పలనాయుడు, సివిపి శ్రీనివాసరావు, గొట్టాపు సింహాచలం, అక్కేన సింహాచలం, సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ, మేస్త్రీలు, కార్మికులు పాల్గొన్నారు.

బలిజిపేట : మండలంలోని పెద్దింపేటలో ప్రజా సంఘాల నేతలు చలో విశాఖ బహిరంగ సభ జయప్రదానికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వెన్నెల వేణు, మజ్జ దుర్గా రావు, గౌరీశ్వరరావు, ఎం.సూరీడమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : నెల్లిమర్ల జ్యూట్‌మిల్ గేటు వద్ద కార్మికులతో సిఐటియు నాయకులు కిల్లంపల్లి రామారావు సమావేశం నిర్వహించారు. సిఐటియు పోరాట ఫలితంగా అక్రమ లాకౌట్ అయిన జ్యూట్‌మిల్ తిరుగుతుందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో విశాఖలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టి.వెంకట్రావు, ఎస్.రామారావు, ఎన్.అప్పారావు, పి.రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురంలో ప్రచార జాతాలో పాల్గొన్న నాయకులు

మల్కాపురంలో ఆటో ప్రచార జాతా

ములగాడ : సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన ఆటో ప్రచార జాతా చేపట్టారు. ఈ జాతాను సిఐటియు మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్షణమూర్తి ప్రారంభించారు. ఈ జాతా మల్కాపురం, శ్రీహరిపురం, హెచ్‌పిసిఎల్, షిప్‌యార్డు, సింధియా, నేవల్ డాక్‌యార్డు పరిధిలోని గొడౌన్స్, ధనరెడ్డి అండ్ గంగిరెడ్డి షిప్పింగ్, శరత్ చటర్జీ, బోత్ర ఐపిఎల్ గొడౌన్స్ ప్రాంతాల్లో సాగింది. అనంతరం జరిగిన సభలో సిఐటియు మల్కాపురం జోన్ నాయకులు, ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు పి.పైడిరాజు మాట్లాడుతూ, బహిరంగ సభకు కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆటో ప్రచార జాతాలో ప్రజానాట్యమండలి ప్రతినిధులు వై.గంగాధర్, సాయి, ఎం.కోటి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

కొమరాడ.. అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు సాంబమూర్తి

పరవాడలో నిర్వహిస్తున్న ప్రచారం

సీతానగరంలో రైసు మిల్లు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు రెడ్డి వేణు

బహిరంగ సభ సన్నద్ధత

ఆదివారం విశాఖ నగరంలోని ఇందిరా ప్రియదర్శిని (పాత మున్సిపల్ స్టేడియం)లో జరిగే సిఐటియు బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. తొలుత ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలోని ఎల్‌ఐసి బిల్డింగ్, అంబేద్కర్ కూడలి నుంచి మహా ప్రదర్శన ప్రారంభమై ఇక్కడకు చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో నగరమంతటా ఎర్రజెండాలు, తోరణాలతో అందంగా ముస్తాబైంది. మహా ప్రదర్శనలో రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది.

ఏర్పాట్లతో నిమగ్నమైన కార్మికులు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

సిఐటియు అఖిల భారత మహాసభలో
వాలంటీర్ల విశేష సేవలు

● విశాఖ నగరం ముస్తాబు, వేదిక ఏర్పాటులోనూ కీలకపాత్ర
● బహిరంగ సభలో సేవలందించేందుకు సమాయత్తం

మహాసభలో ప్రతినిధులకు సేవలందిస్తున్న వాలంటీర్లు

ప్రజాశక్తి - ప్రత్యేక ప్రతినిధి, కామ్రేడ్ అనతలవట్టం ఆనందన్ నగర్

సిఐటియు 18వ అఖిల భారత మహాసభలో మేము సైతం అంటూ వాలంటీర్లు విశేష సేవలందించారు. సిఐటియుతోపాటు ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సుమారు 500 మంది సహాయ సహకారాలు అందించారు. కార్మిక పోరాటాల దశ, దిశలను నిర్దేశించే అఖిల భారత మహాసభ ప్రతినిధుల సభకు విశాఖపట్నంలోని ఎయు కన్వెన్షన్ సెంటర్ వేదికైన విషయం విదితమే. ఈ కార్యక్రమానికి దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి సుమారు 1200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభకు కేరళ, ఇతర కొన్ని రాష్ట్రాల నుంచి ప్రజాప్రతినిధులు సైతం హాజరయ్యారు. ఈ అతిథులందరికీ ఆతిథ్యం అందించడంలో ఎటువంటి ఇబ్బందులూ చోటుచేసుకోకుండా కట్టుదిట్టంగా ప్రణాళికా బద్ధంగా వాలంటీర్లు సేవలందించారు. డిసెంబరు 31 నుంచి ప్రారంభమైన ఈ మహాసభ.. 4న జరిగే ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరిగే బహిరంగ సభతో ముగియనుంది. ఈ నేపథ్యంలో వారం రోజుల ముందుగానే విశాఖపట్నం చేరుకున్నారు. విశాఖ నగరంలోని కూడళ్లను అరుణ పతాకాలతో సుందరంగా అలంకరించడంలో తమ వంతు సహకారం అందించారు. అదే విధంగా ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అనంతవట్టం ఆనందన్ నగర్ వేదికను రూపొందించడంలోనూ సహకరించారు. అతిథులకు ఎటువంటి అసౌకర్యాలూ లేకుండా రవాణా సౌకర్యాలు కల్పించారు. ఈ మహాసభకు హాజరైన ప్రతినిధులను ఎయు కన్వెన్షన్ సెంటర్‌లోని ప్రాంగణానికి చేర్చడం, సమావేశం అనంతరం తిరిగి వారికి వసతి కల్పించిన హోటళ్లకు తరలించడంలోనూ ఉత్సాహంగా పనిచేశారు. అతిథులకు భోజన శాలల్లోనూ సేవలందించారు. చలిలోనూ రాత్రింబవళ్లు సేవలందించి ప్రతినిధుల మన్ననలు పొందారు. ఆదివారం జరిగే బహిరంగ సభలోనూ తమ సేవలను కొనసాగించేందుకు సమాయత్తం అయ్యారు.

శ్రామిక భూమిక

పారిశ్రామిక పారిజాతం కోసం
స్వర్గానికి గురి పెట్టిన పొగగొట్టాలే
చట్టాలను నేల మట్టానికి తొక్కేస్తున్నాయి...
మేధో హక్కులో వాటా ఉన్నా
మేత హక్కుల డాటా దొరకదు...
మేడేలు తెచ్చిన త్యాగాలు కాలేవు
నీరోలు వాయించే ఫిడేళ్లు...
కూలి పైసల ఆశలతో బులిపిస్తూ
కోటి కలల్ని నమ్మబలికిస్తున్న
బహుళ జాతి
కోరుకుంటున్న మరబలికి
ఇప్పుడు
ఇరవై బాహువుల పని సరిపోదు
ఇల నెలవైన
సైకత తైలపు కొలువులో
ఇల్లు గడవడానికి
వెయ్యి చేతుల నైపుణ్యం కావాలి...
పది తలల తెలివిడి చాలదు
శతావధాన శిఖరారోహణాలు కావాలి...
పటిమ ఉంటే
పదవి ఊడదనే భ్రమలేదు
పాదాభివందనాలు చేసినా సరే....
బతిమాలినా
బుగ్గిలోని బతుకు చెల్లునా...
చిట్లిపోయిన
శివుని విల్లు అతుకునా.....
ప్రతిభలోనూ మేలిమికే
ఎక్కే మెట్టు దొరుకుతుంది
పోటీలో ఎగబాకడానికి
పొట్టలో డొక్కలాడిస్తే కుదరదు
మెక్కే మెతుకులూ అంతే...!!
అమ్ములపొదిలోని సమ్మెని కూడా
అమ్మకానికి పెట్టేస్తున్న స్వాములకు
కౌరవుల పైరవీలకు
కాల్మొక్కే పతాకాలకు
కార్మికుల ఓర్మిలో కానరావు
ఒరలో విశ్రాంతి తీసుకొంటున్న
వీర కరవాలాల ఆకలి చేవ్రాళ్లు....!!

లాభాల గనిలోని లావాలు

లాభాల కోసమే
ఇప్పుడు వాడు
ఆలోచించడం లేదు
దాస్యానికి కూడా
దస్తావేజులు రాయాలంటున్నాడు
తెల్ల కాగితాల కట్టల్లోకి
పట్టా భద్రత లేని తెల్ల కాలరు వెట్టిగా
చుట్టేసి...
కన్నేసిన వాడిపై మన్నేసినా....
ఇన్నేసి పన్నేసిన పన్నాగాలా....
నెత్తురు బొట్లు బొటబొట కారుస్తూ
కుర్ర శిరస్సులతో అల్లిన ఎర్ర తివాశీ
ఇక్కడ ఓ కుటీర పరిశ్రమ...
పూర్ణ కుంభ తీర్థం పుచ్చేసుకున్న ప్రభువులే
పండుగ ప్రభలు నిండు ప్రలోభాలకు ...
త్వరలోనే అయిదునాళ్ల పని దినాలు
నాలుగు రోజులకు కుదించాలనుకొంటున్నట్లు
కలలకు బంగారు రంగులద్దుతున్నాడు
బలిమిదీరా బుర్రపైన రుద్దడానికి...
ఇంటి వద్దనుండే పని అని
నమ్మబలికినవాడు...
కంటి రెప్పల వెంట్రుకలకే
సుమస్సుకుమారంగా కట్టేస్తున్నాడు
నొక్కుడు పెట్టెని నొప్పులు
తెలియనివ్వకుండా....
పంటి దగ్గరికే కంచం పంపిస్తున్నాడు
కట్టుగొయ్య పక్కనే పచ్చిక పరకలు
పరిచినట్టు...
పనికి పోషకాహార పథకం...
గొంతు ఎండిపోయి కంఠం కణుసు బారక
ముందే లొట్టి నిండా ద్రావణాలు...
కునుకు రానీయని పానీయ సేవనం..
పీటకు జిగుర్రాసినట్టు
అణువైనా కదలనివ్వని వంటిలోని కండరాలు
తిమ్మిరెక్కి చచ్చుబడక పూర్వమే
జిమ్ములో కుమ్ములాటలు....
నిమిలిత నిద్రకు నియమితమైన మంచం....
వేలి ముద్రలతో వేళల నమోదుకి
ముఖ ముద్రలతో పలు వరుస మధ్య నుంచీ
జారిపోయిన నవ్వుల స్మృతులు ...
నఖ ముద్రలతో దుఃఖపు చుక్కల లెక్కలు...
పగలు లేదు... రేయీూము లేదు....
పెండ్లాము లేదు.... పిలగాండ్లు లేరు....
నోటి కాడ తేప గొట్టాలు...
చెవుల్లోకి దూర్చిన తీవెలు...
చూపుల చూరున మెరుపుల్లా చురుక్కున
మురిపించే చెరకు పానకపు పూర్ణ పోరాణ
దృశ్యాలు....
తెలుగోడి తెలివి తేటలు మేలు జాతి అశ్వాలు
ఇప్పుడు కలిమి కోటలకు వశ్యాలు....
అధికారికంగా తాళి కట్టేసిన
అరచేతి వైకుంఠ పాళిలో
ఆరు నెలలకో ఆరోహణం....
ఆరోగ్యమే పణంగా...
తరువాత బాసురోత్తములు మోగించే
బాజాలతోటి గజారోహణం...
ఎవరి ఊసుల ఉసురో బెడిసికొడితే
మొలిచిన అడ్డు ఊచలతో కథ ముగించే
అసుర భీభత్స క్షేత్రం...
ఆ తరువాత వైకల్పిత వైఫై వైరాగ్యం.......
తొట్ట తొలుత పూలహారాలు మెడలోకి..
తరువాత ఫల హారాలు కడుపులోకి....
ఆ తదుపరి గురు త్వరణపు గుణ కారాలు....
కారాలు నూరేసిన కార్య చాలనాలు...
చివరి చరణానికి భాగ హారాలు.....
ఈర్ష్యలు ఈటెలై పొడిచినప్పుడు కారినవి
ఎర్రటి ఊటలు కావు ఇక్కడ మేట వేసినవి....
మడి కట్టుకొన్న
తోడేళ్ల ఉపవాసాలకు
మేడే మేల్కొలుపులు
తాకట్టు వస్తువులు కావు
తాట తీసే వేట పనిముట్లు!

సైబరు బరువులు...

గుబురుటాకుల మధ్య నుంచీ
కబురు పెట్టినట్టు
గబుక్కున పిలుస్తూనే
గాండ్రించే మృగాధిపత్యాల్నీ....
ఘీంకరించే మదపుటేనుగుల
దంతతొండాల ద్వంద్వ తాండవాల్నీ....
ద్రోహ ద్వారబంధాల నడుమ
దొరవారి వ్యూహాల్నీ చీల్చుకొని
శీఘ్రంగా పూర్తి చేస్తానంటే కూడదిప్పుడు
వెంటాడే వ్యాఘ్రాల కోరలకు చిక్కకుండా
అతి శీఘ్రంగా పని ముగిస్తేనే
గూడు చెదరకుండా
కూడు దొరుకుతుంది..!
నోటితో కాకుండా నొసటితోనే
బుస కొట్టే బాసుల
నీలి బుస్కోట్ల చప్పుడుకి
వణికించే చలి కొట్టాల్లోనూ
గాలి ఘనీభవిస్తుంది
గాజద్దాల్లోని భయార్థ్ర క్షణాలను
గజ గజ వణికించెయ్యడానికి...
కీ ఇచ్చిన గడియారం ముళ్ల
ముల్లుగర్ర గుచ్చిన గానుగెద్దులు
కనులకు గంతలు కట్టుకొని
కొయ్య గుంజ చుట్టూ తిరుగుతూనే
ఉంటాయి...
గుడి గంటలు మెడలో మోగుతుంటే
మెదడులో మౌన మేఘాలు
పరుగెడుతుంటాయి..
కాళ్ల మీద పడే వేళల్ని
వేళ్ల మీద లెక్కించే బేరాలు...
ఉట్టి దాకా ఎగరనియ్యని
వెట్టికి కూడా వేలం పాటలు....
ఎర్రటి బొట్లు కనిపించకుండా
రక్తంలోని శక్తినంతా తోడేసే
తోడేలు నాలుకల తొండి ప్రణాళికలు....
చిరు ఉపాధి వ్యాధిగ్రస్తులకు
చీకటి ఉపవాస ప్రార్థనలు....
సూర్యుడు చురుక్కుమనే
ముందు నుంచీ
చుక్క పొడిచే వరకూ.....
నడిచే విధులకు తిథులూ, తిరనాళ్లూ
ఉండవు....
వ్యయ భారం మోయలేని
కళేబరాలకు వ్యాయామ నియమాలు...
ధన వ్యామోహంతో
ఉబ్బిపోయిన దేహాలు తగ్గడానికి
ధ్యాన శిక్షణా శిబిరాలు...
ఆరోగ్య భద్రత లేని బర్రె తోక బడుగులకు
మర్రి చెట్ల కింద ఆధ్యాత్మిక బోధనలు...
ఆహార్యోక్తులతో దేహార్తి తీరని
వైరాగ్య భాష్యాలు....
బత్తాయి తొక్కలే భత్యాలు నిర్ణయిస్తూ
మీటలే మీసాలు మెలేస్తున్న చోట
వెంట్రుక ముక్కలే కొండలతో పని
చేయిస్తాయి...
స్వేద మథనం కోసమై
ఆకలి దప్పులు ఎరుగని
దేవతలు అధికారులు
దిద్దలేని తప్పులు చేసే
రాక్షసులు కార్మికులు...
శిలారాధనమే చిల్లర సాధనకు
ఆరోతనమైన చోట
పురాతనమే పూరించలేని
మహోద్యమ శంఖం...
తినడానికి నూకలు లేని
ఘర్మ సిక్తమైన నేలలో
ధర్మ యుక్తమైన
సనాతనమే సరికొత్త శాసనం....
విలుకాడి నైపుణ్యాన్ని కాదని
నిలువు నామాల నమ్మకానికి
నిలువు కాళ్ల జీతం..
కుప్పలు పోసిన కలల కలశాలతో
రెప్పలు వాలిచేసిన ఏకాగ్ర నేత్రాలకు
తీక్షణ వీక్షణాల కూలీ..
ఊడిగం లాంటి బాడుగ ఉద్యోగం
ఎప్పుడు ఊడుతుందో తెలీదు...
ఎవని ఉచిత పథకం
ఓ కించిత్తు కాగితమై ఎగిరి
ఎవని ఉదరం మీద ఎత్తి కొడుతుందో
తెలీదు....
పార్లమెంటు పెరటి వాకిట్లోంచీ
పొర్లాడి పారొచ్చిన దొర్లాటకం
పోరాట వీరుల నుదుట
దిద్దుతున్నది ఎర్రటి తిలకం....!!

– డాక్టర్ సుదేరా

(సిఐటియు అఖిల భారత మహాసభ విశాఖలో జరుగుతున్న సందర్భంగా రాసిన దీర్ఘ కవిత)

ఉద్యమాల సారథి.. చైతన్య వారధి

ప్రజాశక్తి – గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ కొత్త సంవత్సరం శ్రామిక వర్గానికి అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. పోరాటాలకు కేంద్రమైన విశాఖలో సిఐటియు 18వ అఖిల భారత మహాసభ జరుగుతుండటంతో కొద్ది రోజులుగా ఇక్కడ పండగ వాతావరణం నెలకొంది. ఈ మహాసభ భవిష్యత్తు కార్మిక ఉద్యమాలకు దిక్సూచిగా నిలువనుందని కార్మిక నేతలు, మేధావులు, ప్రగతిశీలవాదులు భావిస్తున్నారు. ఈ నెల 31న ప్రారంభమైన మహా సభకు నాలుగు రోజుల ముందే ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శ్రామిక ఉత్సవ్ ప్రారంభమై ఈ నెల 2 వరకూ సాగింది. ఇది అందరిలో ఉత్సాహం.. ఉత్తేజం నింపింది. సినీ ప్రముఖులు, జిల్లా ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరై శ్రామిక ఉత్సవ్‌కు వన్నె తెచ్చారు.

శ్రామిక ఉత్సవ్‌లో పుస్తక ప్రదర్శన తలపెట్టగా భారీగా పుస్తక ప్రియులు హాజరయ్యారు. సైన్స్, ఫొటో, కార్టూన్, రైల్వే ఎగ్జిబిషన్లు అందరినీ ఆకట్టుకున్నాయి. చైతన్యం నింపాయి. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సాహిత్య వేదికపై ఏడు రోజులపాటు పలు అంశాలపై సాహిత్య సదస్సులు జరిగాయి. 28న జరిగిన శ్రమకవనంలో పెద్ద సంఖ్యలో కవులు, రచయితలు, గాయకులు పాల్గొని శ్రమ గొప్పతనాన్ని తెలియజెప్పారు. సినీ నటులు ప్రకాష్‌రాజ్, రోహిణి, మాదాల రవి, బాబ్జి, సత్యారెడ్డి, దర్శకులు రాజమురుగన్, సృజన్, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ ఈ ఉత్సవ్‌కు హాజరై తమ సందేశాలనిచ్చారు. వారి ప్రసంగాలు ఉత్సాహం నింపాయి.

మరోవైపు సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలంలూ నెల రోజుల పాటు విశాఖలో ప్రచారం హోరెత్తింది. ఆటో, జీపు జాతాలు, పోస్టర్ ఆవిష్కరణలు, ఉచిత వైద్య శిబిరాలు, జోన్ల స్థాయిలో శ్రామిక ఉత్సవాలు, గ్రూపు మీటింగ్‌లు, గేట్ మీటింగ్‌లు జరిపారు. నగరాన్ని జెండాలు, తోరణాలతో కార్మికులు ఎరుపుమయం చేశారు. ఆదివారం జరిగే మహా ప్రదర్శన, బహిరంగ సభకు భారీగా తరలివెళ్లేందుకు సమాయత్తం అయ్యారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్.. వాష్ అండ్ గో'

వాహన డ్రైవర్‌తో ముఖం కడిగిస్తున్న సీఐ స్వామినాయుడు

ప్రజాశక్తి - కశింకోట: నిద్రమత్తులో జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం లేకుండా స్థానిక పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు స్థానిక సిఐ ఎ.స్వామినాయుడు ఆధ్వర్యంలో వేకువజామున జాతీయ రహదారిలో వాహనాలను ఆపి, వారికి మంచినీరిచ్చి, దగ్గరుండి ముఖం కడిగించడంతోపాటు నీరు తాగించి తగు జాగ్రత్తలు చెబుతూ వెళ్లనిస్తున్నారు. రాత్రి వేళల్లో లాంగ్‌డ్రైవ్‌లో ఉన్న వాహన డ్రైవర్లు నిద్రమత్తులోకి జారి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా 'స్టాప్ వాష్ అండ్ గో' అంటూ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. నిద్ర వస్తే వాహనాలను పార్కింగ్ ప్లేస్‌లో ఆపి, కాసేపు సేదదీరి ముందుకు సాగాలని లారీలు, ఇతర వాహన డ్రైవర్లకు సిఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని పైడివాడ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌కు గురైన బలిరెడ్డి నూకరత్నం కుటుంబీకులను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఆదేశాల మేరకు అయన సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అదేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇందల వెంకట రమణ, కర్రి కనకరాజు, అక్కిరెడ్డి దుర్గినాయుడు, కర్రి నర్సింగరావు, బోకం స్వామి నాయుడు పాల్గొన్నారు.

ప్రతిభ కప్ బాస్కెట్‌బాల్ విజేత 'సెయింట్ అలోసిస్'

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రసాద్

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక ప్రతిభ విద్యాలయంలో నిర్వహించిన 11వ ప్రతిభ కప్ జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో విశాఖ టౌన్ కొత్తరోడ్డు సెయింట్ ఆలోసిస్ స్కూల్ జట్టు విజేతగా నిలిచింది. 15.జట్లు పాల్గొన్న టోర్నమెంట్‌లో బక్కన్నపాలెం సెయింట్ అన్స్, సెయింట్ అలోసిస్ జట్టు ఫైనల్‌కు చేరగా, శనివారం రసవత్తరంగా సాగిన ఫైనల్ పోటీల్లో సెయింట్ అలోసిస్ జట్టు జయకేతనం ఎగరేసి విజేతగా నిలిచింది. రన్నరప్‌గా బక్కన్నపాలెం సెయింట్ ఆన్స్ విద్యార్థులు మూడు, నాలుగు స్థానాల్లో ప్రతిభ విద్యాలయం, సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూలు జట్టు నిలిచాయి. విజేతలకు విశాఖ ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ టిఎస్ఆర్ ప్రసాద్ బహుమతులు అందజేశారు. విజేతలకు రూ.21వేలు, రన్నరప్‌కు 11వేలు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.ఐదువేలు, రూ.మూడు వేలు నగదు బహుమతులతోపాటు ట్రోఫీలను అందజేశారు.కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా బాస్కెట్‌బాల్ ప్రెసిడెంట్ సునీల్ మహంతి,కార్యదర్శి జి. భూషణరావు, ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ప్రతిభ విద్యాలయం డైరెక్టర్ ఆదిరెడ్డి శరత్ తేజ, నిహారిక, హెచ్‌ఎం కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

సరికొత్త వస్త్ర శ్రేణి 'లక్కీ షాపింగ్ మాల్'

మీడియా సమావేశంలో పాల్గొన్న కళ్యాణ్ పడాల

బిగ్ బాస్ విజేత కళ్యాణ్ పడాల

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : సంక్రాంతి శుభ సందర్భంలో ఆధునికత మేళవించిన సరికొత్త వస్త్ర శ్రేణితో, కళ్ళు చెదిరే ఆఫర్స్‌తో డాబాగార్డెన్స్‌లోని లక్కీ షాపింగ్ మాల్ ప్రజల ముందుకు వచ్చిందని బిగ్ బాస్-9 విజేత కళ్యాణ్ పడాల అన్నారు. ఈ ప్రాంతంలో లక్కీ షాపింగ్ మాల్ ఏర్పాటై 8 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా లక్కీ వార్షికోత్సవ ఆఫర్లను ప్రకటించిందని తెలిపారు. శనివారం లక్కీ షాపింగ్ మాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం నాణ్యతను పాటిస్తూ, శారీస్, మెన్స్, కిడ్స్, ఉమెన్స్ విభాగాలలో మునిపెన్నడూ లేని విధంగా అద్భుతమైన కలెక్షన్స్ శబ్ధం చేసిందని చెప్పారు. నగర ప్రజలు లక్కీ షాపింగ్ మాల్ సందర్శించాలని కోరారు. అనంతరం ఈనెల 9న విడుదల కానున్న ప్రభాస్ సినిమా రాజాసాబ్ 'షర్ట్' ఆవిష్కరించారు. లక్కీ షాపింగ్ మాల్ యజమాని రత్తయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్కీ షాపింగ్ మాల్స్ 15 ఉన్నాయని, త్వరలోనే తిరుపతిలో మరో షాపింగ్ మాల్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మరొక యజమాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

అభ్యుదయ యాత్ర ముగింపులో డిఎస్‌పి శ్రావణి

అనకాపల్లిలో అభ్యుదయ యాత్ర ర్యాలీ

ప్రజాశక్తి- అనకాపల్లి రూరల్ : మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత సమాజ నిర్మాణమే అభ్యుదయ యాత్ర లక్ష్యమని డిఎస్‌సి శ్రావణి అన్నారు. విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపినాథ్ జెట్టి ఆధ్వర్యంలో నవంబర్ 12న పాయకరావుపేటలో హోంశాఖ మంత్రి అనిత ప్రారంభించి, ఇచ్ఛాపురం వరకు 53 రోజులపాటు సాగిన అభ్యుదయం సైకిల్ యాత్ర శనివారం అనకాపల్లి ఎన్‌టిఆర్ గ్రౌండ్‌లో ముగిసింది. ఈ సందర్భంగా డిఎస్‌సి శ్రావణి మాట్లాడుతూ 73 మండలాలు, 501 గ్రామాలను కవర్ చేస్తూ 1300 కిలోమీటర్లు ప్రయాణించిన ఈ యాత్రలో 1,800 విద్యాసంస్థల నుంచి 1.14 లక్షల మంది విద్యార్థులు, 36,100 మంది ప్రజలు, వేలాది మంది పోలీస్ సిబ్బంది భాగస్వాములయ్యారన్నారు. 200 మంది పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, గేయాలు, ప్లకార్డులు, పోస్టర్లు ద్వారా 2,500 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారన్నారు. అభ్యుదయ యాత్ర క్షేత్రస్థాయిలో గణనీయమైన మార్పును తీసుకొచ్చిందన్నారు. గంజాయి, డ్రగ్స్ నియం త్రణకు . డ్రోన్ల నిఘా, హాట్‌స్పాట్ గుర్తింపు, డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా నిర్మూలన చర్యలు కొనసాగుతున్నా యన్నారు. ఈసందర్భంగా యాత్రలో పాల్గొన్న విద్యార్థు లకు బహుమతులు అందజేశారు. టౌన్ సిఐ ప్రేమ్ కుమార్, కశింకోట సిఐ స్వామినాయుడు, రూరల్ సిఐ అశోక్‌కుమార్, ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ ఉన్నారు.

గ్రామ పంచాయతీల తీర్మానం మేరకు

అభివృద్ధి పనులు చేపట్టాలి

కశింకోట మండల సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మి

ప్రజాశక్తి - కశింకోట : పంచాయతీ పాలక వర్గం తీర్మానం మేరకు పనులు చేపట్టాలని కశింకోట ఎంపిపి కలగా లక్ష్మి గున్నయ్య నాయడు అన్నారు శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సహకారం అందించాలని కోరారు. ముఖ్య మంత్రి చంద్రబాబు సూచన మేరకు తాళ్ళపాలెం గురుకుల పాఠశాల అభివృద్ధికి రూ.1.5 లక్షలు, కిచెన్ గార్డన్‌కు రూ.లక్ష, కశింకోట రెవిన్యూ కార్యాలయంలో మరుగుదొడ్ల నిర్మాణాలకు రూ.3లక్షలు మంజూరుకు తీర్మానం చేసి నివేదిస్తున్నట్లు తెలిపారు. అధికారులు ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. తాళ్లపాలెం జంక్షన్‌లో ఆర్‌టిసి బస్సులు ఆగడం లేదని సభ్యులు సభ దృష్టికి తేగా వెంటనే అనకాపల్లి ఆర్టీసీ డిఎంతో ఫోనులో మాట్లాడారు. జె. తుని పంచాయతీ పాలక వర్గం తీర్మానం చేసిన పనులు చేయడం లేదని సర్పంచ్ కొన అరుణ ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నియంత్రించాలని మోసాయ్యపేట సర్పంచ్ రాజేశ్వేరి కోరారు. పంచాయతీ నిధులు రాక పారిశుధ్య కార్మికులు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందనిఎన్. జి పాలెం సర్పంచ్ నూకరత్నం అన్నారు. శ్మశాన వాటికి అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని గొబ్బురు సర్పంచ్ మళ్ల మణి కోరారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పుతోపాటు మహాత్మా గాంధీ పేరు తొలింగించడం సరికాదని ఉగ్గినిపాలెం సర్పంచ్ కలగ గున్నయ్య నాయుడు అన్నారు. ప్రభుత్వ పథకాలకు అంబేద్కర్, గాంధీ లాంటి మహానీయుల పేర్లు ఉంటే తప్పేంటని, వాటిని మార్చాల్సి అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. మహానీయులను అవమానించడం సహేతకం కాదన్నారు. హౌసింగ్ ఎఇఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు కోరుతూ 1892 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి నమ్మి మీణా గణేష్, ఎంపిడిఒ చంద్రశేఖరరావు, ఎఒ. ఖాన్ సర్పంచ్‌లు నాగమణి, చిరికి సత్య నారాయణ, కొన నాయడు,డిప్యూటీ ఎంపిడిఒ తోటారావు, పశు వైద్యాధికారి డాక్టర్ చైతన్య మణి, వ్యవసాయ అధికారి స్వప్న, ఎంఇఒ జివి. రమణి, ఎపిఒ శ్రీనివాస్, ఎపిఎం పార్వతి, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ అధికారి నిర్మల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొక్కుబడి సమావేశాలతో ప్రయోజనమేంటి?

- అధికారుల గైర్హాజరుపై మండల సభలో సభ్యుల ధ్వజం
- సమస్యలకు సమాధానం చెప్పే పరిస్థితి లేకపోవడంపై ఆగ్రహం

మండల సభలో మాట్లాడుతున్న ఎంపిపి సూరిబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్: గ్రామ పంచాయతీలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న మినరల్ ఫండ్ ఇవ్వడంలో ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నిబంధనలతో గ్రామాల్లో నిధుల కొరత ఏర్పడి అభివృద్ధి కుంటుపడే పరిస్థితి నెలకొందని మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సమావేశంలో పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొని సమస్యలు లేవనెత్తారు. ప్రధానంగా అక్రమ గ్రావెల్‌పై పలు ప్రశ్నలు అడగగా రెవిన్యూ అధికారులు గానీ, మైనింగ్ శాఖ అధికారులు గానీ సరైన సమాధానాన్ని ఇవ్వలేకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్‌పోస్టుల్లో సిబ్బందిని మేనేజ్ చేసుకుంటే అనుమతులతో పని లేకుండా గ్రావెల్ తరలించవచ్చా అని అడిగిన ప్రశ్నకు, సంబంధిత తహసీల్దార్ గానీ మైనింగ్ అధికారులు కానీ సరైన సమాధానం చెప్పకపోవడంపై మండిపడ్డారు. గొలగాం సర్వే నెంబరు 288 లో అనుమతులు లేకుండా పది రోజులుగా జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై ప్రశ్నిస్తే అలా వెళ్లేందుకు వీలు లేదని దాన్ని పరిశీలిస్తామని రెవిన్యూ మైన్స్ అధికారులు సమాధానం ఇచ్చారు. అనుమతులు లేకపోయినా చెక్ పోస్టు వద్ద సిబ్బంది తప్పుడు బిల్లును చూపిస్తే వదిలేయడమేంటి అని ప్రశ్నించారు. వీటన్నిటి పై రెవెన్యూ, మైన్స్ అధికారులు ఆర్ఐ శ్రీనివాసరావు, తహసిల్దార్ ఆనందరావు సమాధానం ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, మురుగుకాలువల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ అధికారుల ఏం చేస్తున్నారని అధికార పార్టీకి చెందిన డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, ప్రతిపక్షానికి చెందిన ఎంపిటిసి పంచదార్ల కన్నారావు ప్రశ్నించారు. తుమ్మపాల, కొత్తూరు, బౌలివాడ మేజర్ పంచాయతీల్లో తాగునీటి సమస్యలపై ఆయా సెగ్మెంట్ల సభ్యులు ప్రశ్నించారు. గ్రామాల్లో కనీస సమస్యలపరిష్కారం, సౌకర్యాలను కల్పించలేని దుస్థితిలో ప్రజలు తమను దుమ్మెత్తిపోస్తున్నారని వెంకుపాలెం గ్రామ సర్పంచ్ రాపేటినాగేశ్వరరావు అవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై మురుగనీరు పారే చోట డ్రైనేజీల నిర్మాణానికి వెంటనే దరఖాస్తు చేసుకున్నట్లయితే పనుల ప్రారంభిస్తామని ఎపిఒ సుప్రియ అన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చారని, దీనిపై ఈ నెల 5వ తేదీ నుంచి గ్రామాల్లో గ్రామసభ నిర్వహిస్తున్నామని ఎపిఒ అన్నారు. ఎరువుల పంపిణీపై తుమ్మపాల ఎంపిటిసి ప్రశ్నకు ఎఒ రంగాచారి సమాధానమిస్తూ, యూరియా అందుబాటులో ఉందని, విస్తీర్ణంతో సంబంధం లేకుండా ఎవరు తమను సంప్రదించినా అందజేస్తామన్నారు. మాటూర్ నుంచి సిహెచ్ అన్నగ్రహారం రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యే కొణతాల ఆరమకృష్ణ రూ.10 కోట్లు మంజూరు చేశారని, వచ్చే ఏడాది నాటికి పనులు పూర్తి అవుతాయని ఎంపిటిసి చదరం నాగేశ్వరరావు అన్నారు.ఇళ్లపట్టాలు మంజూరులో ఆలస్యంపై ఎంపిటిసి బొండా అప్పలరాజు ప్రశ్నించారు. మండల సమావేశంలో ప్రధానంగా ఆర్అండ్‌బితోపాటు పలువురు ముఖ్యశాఖల గైర్హాజరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడునెలల కోసారి జరిగే మండల సభలకు అన్ని శాఖల అధికారులు రాకపోవడం శోచనీయమని, అధికారులు హాజరుకాకుంటే సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎవరు పరిష్కరిస్తారని ప్రశ్నించారు. మొక్కుబడి సమావేశాలతో ప్రయోజమేంటని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యధోరణి, మండల సభకు గైర్హాజరుపై జిల్లా కలెక్టర్, ప్రభుత్వం ద ష్టికి తీసుకెళ్లి తగుచర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదించాలని ఎంపిడిఒ అశాజ్యోతిని ప్రజా ప్రతినిధులు సూచించారు.. కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

అవగాహనతోనే వినియోగదారులకు హక్కులు

ఆహార భద్రత కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి అనకాపల్లి : ఆహార భద్రత కమిషన్ పర్యవేక్షణకే పరిమితం కాదు, ఫిర్యాదుల పరిష్కారానికీ ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో 'మేలుకో... హక్కులు తెలుసుకో - అందరి చుట్టం వినియోగదారుల రక్షణ చట్టం' బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ సరుకులు పంపిణీ, అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలులో లోపాలుంటే ఆహార భద్రత కమిషన్‌కు లిఖితపూర్వకంగా లేదా వాట్సప్ నెంబర్ 9490551117కు ఫిర్యాదు చేయాలని సూచించారు.కార్యక్రమంలో కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ, సర్వేజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరమేష్ (పరి), హాస్య కళాసమితి వ్యవస్థాపకులు విల్లూరి సంతోష్‌కుమార్, బుద్ద ప్రవీణ్‌కుమార్, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విజయ ప్రతాప్‌రెడ్డి

మూడు మండలాల్లో విస్తృత పర్యటన

అనకాపల్లి : రాష్ట్ర ఆహార భద్రతా మండలి ఛైర్మన్ చింతా విజయ ప్రతాపరెడ్డి శనివారం పరవాడ, సబ్బవరం మండలాలు, అనకాపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పరవాడలో ఒకటో నెంబరు రేషన్ దుకాణంలో సరుకుల పంపిణీని పరిశీలించారు పరవాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్నభోజనం పరిశీలించారు. పెదముషివాడ అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. కొప్పాక అంగన్వాడి కేంద్రంలో పిల్లల సంరక్షణ పరిశీలించి సంతప్తి చెందారు. జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో ఎండిఎ మెనూ అమలుపై విద్యార్థులను ప్రశ్నించారు అనకాపల్లి గురుకులంలో చికెన్ మెనూ ప్రకారం పెట్టడం లేదని విద్యార్థులు ఆయన దృష్టికి తేగా ప్రిన్సిపల్, కేర్ టేకర్‌కు సూచించారు. అనకాపల్లి బిసి గురుకులాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. సబ్బవరంలోని అంబేద్కర్ గురుకులం, కెజిబివి, రేషన్‌డిపో, గాలి భీమవరం హాస్టల్‌ను సందర్శించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి పివిఎస్‌ఎన్ మూర్త్ధి మేనేజర్ ఎం జయంతి, ఐసిడిఎస్ పీడీ సూర్యలక్ష్మి, డిఇఒ జి.అప్పారావు నాయుడు పాల్గొన్నారు

గురుకులాన్ని ఆకస్మిక సందర్శన

సబ్బవరం : స్థానిక అంబేద్కర్ గురుకులాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి శనివారంఅకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, ఆహార తయారీకి ఉపయోగిస్తున్న సరుకులను పరిశీలించారు. భోజనశాలను పరిశీలించారు.

అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం, వసతిపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యానికి తీసుకుంటున్న చర్యలు, వైద్య పరీక్షల నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, మెనూ అమలులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సిహెచ్ కేశవరావును ఆదేశించారు కార్యక్రమములో జిల్లా సమన్వయాధికారి జి. గ్రేసీ, తహశీల్దార్ చిన్నికృష్ణ పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకూ టిడిపిలో న్యాయం

ప్రశంసాపత్రం ఇస్తున్న మాజీ ఎంపీ చలపతిరావు

ప్రజాశక్తి- యలమంచిలి టౌన్ : కష్టపడిన ప్రతి కార్యకర్తకూ తెలుగుదేశం పార్టీలో గుర్తింపు, న్యాయం జరుగుతుందని, మాజీ ఎంపి పప్పల చలపతిరావు అన్నారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన యలమంచిలి నియోజకవర్గ పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బూత్, యూనిట్ స్థాయి కార్యకర్తలను గుర్తించి వారికి సముచితమైన స్థానం కల్పించడం, అవార్డులు అందజేయడం అభినందనీయమన్నారు పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల్లో ఎన్నికల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని, పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లి శివ నారాయణమూర్తి, మండల అధ్యక్షులు లాలం శ్రీ భరత్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పీలా తులసీరామ్, పెంటకోట విజయ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,పలువురు డైరెక్టర్లు భీమరశెట్టి శ్రీనివాసరావు, డొక్కా నాగభూషణం మామిడి శివ అప్పారావు, కడియం అనురాధ పాల్గొన్నారు

అనకాపల్లి రూరల్ :కష్టపడి పనిచేసిన వారికే పార్టీలో గుర్తింపు, నామినేటెడ్ పదవులు ఇస్తామని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శనివారం పట్టణంలో కోట్ని వీధిలో 84వ డివిజన్ కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి నీలబాబు ,వార్డు టిడిపి ప్రెసిడెంట్ తలారి లక్ష్మి ప్రసాద్ ఆధ్వర్యంలో కాఫీ విత్ క్యాడర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 'మై టిడిపి' యాప్‌పై అవగాహన కల్పించారు. పార్టీ బలోపేతం, అర్హులకు ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాలను అందించడం, విపక్ష ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేసారు.

ఆశాజనకంగా రబీ పైర్లు

మాట్లాడుతున్న ఏడిఆర్ ముకుందరావు

ప్రజాశక్తి -అనకాపల్లి : ఖరీఫ్ సీజన్‌లో సమృద్ధిగా కురిసిన వర్షాలకు రబీ పంటలు ఆశాజనకంగా ఉన్నాయని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహసంచాలకులు డాక్టర్ సిహెచ్ ముకుందరావు అన్నారు. శనివారం ఆర్ఎఆర్ఎస్‌లో శిక్షణ సందర్శన కార్యక్రమంలో మాట్లాడుతూ, . ఖరీఫ్‌లో సాధారణం కంటే ఏడుశాతం అధిక వర్షాలకు 21 శాతం అధిక విస్తీర్ణం వరి సాగు అయిందన్నారు. రబీలో అపరాలు, నువ్వులు వంటి ఆరుతడి పంటలుకు వాతావరణం అనుకూలంగా ఉందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎం ఆశా దేవి మాట్లాడుతూ ఖరీఫ్ లో వచ్చిన చీడపీడల తక్కువగా ఆశించడం వల్ల పురుగుమందుల వినియోగం తగ్గించి, నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, ఆర్ఎఆర్ఎస్ శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీలత, రమణమూర్తి, ఆదిలక్ష్మి ఎంబిజి ఎస్ కుమారి, ఉమామహేశ్వరరావు, వివిధ డివిజన్ల వ్యవసాయ అధికారులు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

పైపు లైన్ లీకేజీతో తాగునీరు వృథా

ప్రజాశక్తి- వడ్డాది : బుచ్చయ్యపేట మండలం ఎల్ సింగవరం గ్రామంలో వాటర్ ట్యాంక్ పైపులు లీకేజీతో తాగునీరు వృథాగా పోతోందని స్థానికులు అంటున్నారు. 20వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్‌ట్యాంకు కింద వేస్ట్ వాటర్ పోవడానికి ఏర్పాటుచేసిన పైపులైన్ లీకేజీతో, ట్యాంకును నీటితో నింపినప్పటికీ, దానిలోని నీరు వాడకున్నా ఐదారు గంటల్లోనే నీరంతా ఖాళీ అయి పోతోందని స్థానికులు అంటున్నారు. దీంతో రోజూ రెండు పూటలా కుళాయిల ద్వారా విడుదల చేసిన నీరు ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, పైపులైన్ లీకేజీని అరికట్టి పూర్తిస్థాయిలో నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పాడైన బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి- మునగపాక: మండలంలోని మూలపేట గ్రామంలో పాడైన బోరుకు శనివారం సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. రైతు కమతాలలో రైతులు, కూలీలకు దాహార్తిని తీర్చేందుకు ఇతర అవసరాలకు ప్రయోజనకరంగా ఉన్న బోరు పాడవ్వడంతో వెంటనే స్పందించి బాగుచేసి వినియోగంలోకి తెచ్చామన్నారు.పంచాయతీ కార్యదర్శి మొల్లేటి గంగాధర్, వార్డు సభ్యులు ఆడారి సన్యాసినాయుడు, తాత నాయుడు, సత్యనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి- అనకాపల్లి రూరల్ : ట్రాఫిక్ నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించడం ద్వారా సురక్షితంగా గమ్యాలను చేరుకోవచ్చని స్థానిక ట్రాఫిక్ సిఐ ఎం.వెంకటనారాయణ అన్నారు. శనివారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, నో పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలను నిలపరాదని సూచించారు. ప్రధాన కూడళ్ల వద్ద, బస్‌స్టాండ్ సమీపంలో వాహనాలను ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. పట్టణంలోని కొత్తూరు, నెహ్రూ చౌక్ జంక్షన్ల వద్ద ఏర్పాటు చేసిన ఎఎన్‌పిఆర్ సిసి కెమెరాలతో ట్రాఫిక్ ఉల్లంఘనలు గుర్తించి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆటో డ్రైవర్లకు సూచించారు.

ఉత్సాహంగా కెఆర్‌కె కప్ క్రికెట్

గెలిచిన ఎలమంచిలి జట్టుతో రాంకీ

ప్రజాశక్తి-కశింకోట : అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్జీ పాలెంలో నిర్వహిస్తున్న కెఆర్‌కె కప్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. శనివారం సెమీఫైనల్స్ పోటీలను అనకాపల్లి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి భీమరశెట్టి రాంకీ ప్రారంభించి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. సెమీఫైనల్స్‌లో కొక్కిరపల్లి జట్టుపై యలమంచిలి జట్టు 17 పరుగుల తేడాతో గెలుపొందింది. పోటీలో ప్రతిభ చూపిన గణేష్‌కు మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డును రాంకీ అందజేశారు.కార్యక్రమం తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి, మాజీ ఎంపిపి వేగి గోపీకృష్ణ, ఎన్టీఆర్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, నైనం శెట్టి రమణారావు, కలగ సోమేశ్వరరావు, దాడి నాగరాజు, కర్రి సత్యనారాయణ, కలిగట్ల సింహ[పాల్గొన్నారు

జాతీయ యోగా పోటీల్లో నరసింగరావు ప్రతిభ

బహుమతితో నరసింగరావు

ప్రజాశక్తి-అనకాపల్లి : బాపట్ల జిల్లా జిల్లేలమూడిలో నిర్వహించిన జాతీయస్థాయి యోగా పోటీల్లో తుమ్మపాల శ్రీకృష్ణ యోగా కేంద్రం టీచర్ బుదిరెడ్డి నరసింగరావు ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. ఇండియన్ యోగ ఫెడరేషన్ సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 44వ జాతీయ యోగాసనం ఛాంపియన్‌షిప్ పోటీల్లో 50ఏళ్ల పైబడిన విభాగంలో నరసింగరావుకు రెండవ స్థానం వచ్చింది. ఈ సందర్భంగా ఆయనను గ్రామ నాయకులు, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

వ్యాసరచన పోటీ విజేతలకు అభినందన

బహుమతులు అందజేస్తున్న డిఎస్‌పి శ్రావణి

ప్రజాశక్తి - కశింకోట : డ్రగ్స్ అనర్థాలు, వాటిని నిరోధించడంలో యువతపాత్ర అనే అంశంపై జిల్లా వ్యాప్తంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఆర్ఇసిఎస్ పాలిటెక్నిక్ విద్యార్థులు జి.జీవితకు మొదటి బహుమతి, కె.మోష్మి మధులికకు రెండవ బహుమతి, మోక్షితకు తృతీయ బహుమతి వచ్చాయని ప్రిన్సిపాల్ బి. ఉమాశంకర్ తెలిపారు. అనకాపల్లి ఎన్.టి.ఆర్ స్టేడియంలో డిఎస్‌పి. శ్రావణి , కశింకోట సిఐ అల్లు స్వామినాయుడు నుంచి బహుమతులను స్వీకరించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను గురుకులంలో ప్రిన్సిపల్‌తో అసోసియేట్ ప్రిన్సిపాల్ కె.శివ, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ

ప్రజాశక్తి -కశింకోట : మండలంలో జమోదులపాలెం పాఠశాల విద్యార్థులకు కర్రి రమేష్ జయంతి సందర్భంగా పౌర్ణమి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష అట్టలు, బాక్స్‌లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ కాండ్రేగులు నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని, ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.చదువుతో అటపాటల్లో రాణించాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో అవసరమైన అదనపు నైపుణ్యాలను సాధించాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తగాదాలతో కక్షలను పెంచుకోవద్దు

ప్రజాశక్తి- దేవరాపల్లి : ప్రతి చిన్న విషయానికీ తగాదాలు పడి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుని కక్షలు పెంచుకోవద్దని జిల్లా డివిజనల్ డెవలెప్మెంటు అధికారిణి మంజుల వాణి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమన్వయ కమిటీ (ఎంఎల్‌పిసి) సమావేశంలో పాల్గొన్నారు. రైవాడ రిజర్వాయరు నిర్మాణ సమయంలో నిర్వాసితునిగా తనకు ఇచ్చిన ఇంటి స్థలాన్ని వేరొక వ్యక్తి ఆక్రమించుకున్నారని, కతరాజు దేముడు చేసిన ఫిర్యాదుపై విచారణ చేశారు.

ఇరు వర్గాల వారిని పిలిపించి ఫిర్యాదు దారుడి ఇంటి స్థల సమస్యను పరిష్కరించారు.కార్యక్రమంలో ఉప తహసీల్దారు అప్పారావు, ఎంపిడిఒ సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

గొలుగొండలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న నేతలు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో శనివారం లింగంపేట, చీడిగుమ్మల సచివాలయాల్లో కూటమి నేతలు రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. లింగంపేట కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి అనకాపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, రైతాంగం సంక్షేమమే సమాజ సంక్షేమంగా భావిస్తూ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజాప్రతినిధుల ఫోటోలు పట్టాదారు పాసుపుస్తకాలపై ఉండడంతో ఆందోళన చెందుతున్న రైతాంగానికి ఊరటగా ఉండాలనే ఉద్దేశంతో రాజ్యముద్రత కూడిన పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రతి ఒక్క రైతు అధికారులను అడిగి తీసుకోవాలన్నారు. లింగం దొరపాలెం, తాళ్ళ చీడికాడ, చీడిగుమ్మల రెవెన్యూ గ్రామాలకు చెందిన రైతులకు పట్టాదారు పుస్తకాలను అధికారులు, కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీడిగుమ్మల పిఎసిఎస్ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సర్పంచ్ సంతోష్‌కుమార్, టిడిపి లింగంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు మరిస వెంకటరమణ, మాజీ సర్పంచులు పరవాడ అప్పలనాయుడు, గెడ్డం సత్యనారాయణ, మిడతన సూరిబాబు, టిడిపి చీడిగుమ్మల గ్రామ కమిటీ అధ్యక్షులు కామిరెడ్డి గోవిందు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవి ప్రసాద్ వీఆర్వోలు శ్రీనివాసరావు, కృష్ణ లు పాల్గొన్నారు.

మునగపాకలో పట్టాలు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

కె కోటపాడు: మండలంలోని రీ సర్వే పూర్తయిన 20 గ్రామాల్లో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను షెడ్యూల్ ప్రకాకరం తహశీల్దార్ భుజంగరావు ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నారు. భూయజమానుల బయోమెట్రిక్, ఇకెవైసి వెరిఫికేషన్ ద్వారా వీటిని అందజేస్తున్నారు.
ద్వారా ఈ కేవైసీ వెరిఫికేషన్ చేసి పాస్ పుస్తకాల అందించాలని కోరారు. గ్రామాల్లో పాస్ పుస్తకాలు పంపిణీకి ముందు గ్రామసభలు నిర్వహించి రైతులకు వివరించాలన్నారు.

కశింకోట :మండలంలోని గొబ్బురు గ్రామం లో రెవిన్యూ గ్రామసభలో 85 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను తహశీల్దార్ తిరుమలరావు అందజేశారు కార్యక్రమంలో జనసేన నాయకులు మళ్ల వెంకటరమణ (బాబు) మళ్ల సూర్య రావు పాల్గొన్నారు.

మునగపాక: స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయికృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు పెంటకోట విజయ్ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారుకార్యక్రమంలో టిడిపి నాయకులు భీమరశెట్టి శ్రీనివాసరావు, ఆడారి మంజు, దాడి శివ, విల్లూరి నూక నరసింహారవు, ఆడారి లక్ష్మణరావు, వేగి ప్రకాష్, దాడి బీము నాయుడు బేలా లక్ష్మణరావు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని రాజాం, తైపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పుస్తకాలను తహశీల్దార్ ఎం.లక్ష్మి ఆధ్వర్యంలో కూటమి నేతలు పాల్గొనగా, అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మరిసా నరేష్ మాట్లాడుతూ, రైతులకు రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను అందజేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటోందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న, ఆర్ఐ శ్రవణ్ రైతులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేటలో పట్టాలు ఇస్తున్న తహశీల్దార్

ఆనందపురం : ఆనందపురం మండలం పాలవలస, గుడిలోవ గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను శనివారం ఆర్‌డిఒ సంగీత్‌మాథుర్ పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌పుస్తకాలపై రాష్ట్ర ప్రభుత్వ రాజముద్ర మాత్రమే ఉంటుందని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఏవైనా తప్పులుంటే వెంటనే దరఖాస్తు చేసి సరిచేసుకోవాలని సూచించారు. పాలవలస పంచాయతీ పరిధిలో మొత్తం 414, గుడిలోవ గ్రామంలో 186 పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనుబాబు, ఆర్ఐ అవినాష్, టిడిపి నాయకులు తాత్రాజు అప్పారావు, తమ్మిన అప్పలరాజు, పాలవలస శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెందుర్తి : మండలం చింతగట్ల గ్రామంలో పెందుర్తి మండలం రెవెన్యూ అధికారి ఇంటి వెంకటఅప్పారావు ఆధ్వర్యంలో పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చింతగట్ల పంచాయతీలో 450 పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీచేసినట్లు తెలిపారు. తహశీల్దార్ వెంకట అప్పారావు మాట్లాడుతూ, రైతులకు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఇదే సందర్భంగా గ్రామంలో నూతనంగా మంజూరైన స్పౌజ్ పెన్షన్‌ను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.

ఆనందపురం మండలంలో
పాస్ పుస్తకాలను ఇస్తున్న ఆర్‌డిఒ

నేడు హోం మంత్రి అనిత పర్యటన

- పలుచోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -నక్కపల్లి:రాష్ట్ర హెూం మంత్రి వంగల పూడి అనిత పర్యటన వివరాలను శనివారం పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ వెల్లడించారు. ఈనెల 4న ఆదివారం ఉదయం ఎస్.రాయవరం మండలం, దార్లపూడిలో వెంకటేశ్వర స్వామి వారిని మంత్రి దర్శించుకుంటారు.అనంతరం దార్లపూడి-ఏటికొప్పాక రహదారి శంకుస్థాపన, దార్లపూడిలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో పలు భవనాలు ప్రారంభిస్తారు. అనంతరం నక్కపల్లి మండలం, సారిపల్లిపాలెం-రాజయ్యపేట రహదారి శంకుస్థాపన, నక్కపల్లిలో మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేపడతారని, అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలకు హెూం మంత్రి అనిత చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేస్తారని వెంకటేష్ తెలియజేశారు.

రీ సర్వేలో పాల్గొన్న నాయకులు. అధికారులు

రీ సర్వేను
రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-గొలుగొండ: రైతులంతా రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ చైన్లు అన్నారు. మండలంలో కొమిర రెవెన్యూ గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారులు రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ చైనులు మాట్లాడుతూ, పెండింగ్ భూ సమస్యలన్నీ రీసర్వేతో పూర్తిగా తొలగి పోతాయన్నారు. ప్రతి ఒక్క రైతు భూమి దగ్గర ఉండి అధికారులతో రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులంతా తమ దగ్గర ఉన్న భూ హక్కు కలిగిన సంబంధిత పత్రాలను తీసుకువచ్చి రెవెన్యూ అధికారులతో రీ సర్వేను పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కర్రి నాయుడు, మాజీ ఎంపీటీసీ నల్లబెల్లి రాజు, ఏటి గైర్యం పేట గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లబెల్లి స్వామి, సర్పంచ్ బిడిజాన రామకృష్ణ, వీఆర్వోలు అప్పారావు, రాజు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని జోగంపేట మండల పరిషత్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం అనుకొని 11 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డు పక్కన ఏర్పాటు చేశారు. ఎటువంటి కంచెను ఏర్పాటు చేయలేదు. దీంతో పాఠశాలకు, అంగన్వాడీకి వెళ్లే పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. గతంలో ఎస్సీ హాస్టల్లో జరిగిన సంఘటనపై ఇప్పటికే ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు పెంచాలని కోరుతున్నారు.

రోడ్డు పక్కన కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

మహిళా ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతోత్సవాల సందర్భంగా దేవవరం గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. సావిత్రి బాయి పూలే స్త్రీ విద్య కోసం చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.నూకరాజు, యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు డిఆర్‌కే శాస్త్రి, జిల్లా గౌరవ అధ్యక్షులు పంపనబోయిన వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న యుటిఎఫ్ నేతలు, టీచర్లు

పింఛన్ అందజేస్తున్న నాయకులు

రూ.10 వేల పింఛను పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండలో పేరాలసిస్ లబ్దిదారుడు చిట్ల లక్ష్మికి రూ.10వేల ఫింఛనును టిడిపి అనకాపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వికలాంగులు, వృద్ధులతో పాటు పేరాలసిజ్ రోగులకు సైతం పింఛన్లు అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ఉపాధ్యక్షులు గండేపల్లి రాము, మాజీ సర్పంచ్ చిట్టిబాబు, కార్యదర్శి టివి.రమణ, పాల్గొన్నారు.

విద్యార్థులకు మట్టి పరీక్షలపై వర్క్ షాప్

ప్రజాశక్తి-పాడేరు:పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని బిఎస్సి మహిళా విద్యార్థినిలకు ఏరీస్ అగ్రో లిమిటెడ్ సహకారంతో "మట్టి పరీక్షలు, విశ్లేషణ"పై రెండు రోజుల వర్క్‌షాప్ శుక్ర, శనివారాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ . వి.చిట్టబ్బాయి ప్రారంభించి ప్రసంగించారు. శాస్త్రీయ మట్టి పరీక్షల ప్రాముఖ్యత, స్థిరమైన వ్యవసాయంలో వాటి పాత్రను వివరించారు. విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానం పొందుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా విజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్. రసూల్ ప్రసంగిస్తూ, నైపుణ్యాభివృద్ధి ఆధారిత శిక్షణ, పరిశ్రమ, విద్యాసంస్థల సమన్వయం ద్వారా విద్యార్థుల ఉద్యోగావకాశాలు, ప్రాయోగిక సామర్థ్యం పెరుగుతాయని తెలిపారు. ఏరీస్ అగ్రో లిమిటెడ్‌కు చెందిన జెజెడ్ ఎమ్ కె.కృష్ణారావు, ఏజెడ్ఎం. ఎస్.అశోక్ బాబు మట్టి నమూనాల సేకరణ విధానాలు, పోషక తత్వాల విశ్లేషణ, మట్టి పరీక్షల ఫలితాల, పంటల నిర్వహణలో వాటి ఉపయోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఊరేగిస్తున్న అర్చకులు

అశ్వ వాహనంపై వెంకన్న ఊరేగింపు

ప్రజాశక్తి -నక్కపల్లి: ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాసం, రాపత్తు అధ్యయన ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం పలు ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసారు. మాడవీధుల్లో తిరువీధి సేవను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, అర్చకులు పీసపాటి శేషాచార్యులు, గోపాలాచార్యులు, పవన్, రంగబాబు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- నర్సీపట్నంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్:నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జూనియర్ సివిల్ జడ్జి శ్రీధరణి జెండా ఊపి ప్రారంభించారు. అబీద్ సెంటర్ నుంచి శ్రీకన్య కూడలి వరకు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండి దేశాభివృద్ధి కోసం పని చేయాలని చెప్పారు. మాదక ద్రవ్యాలతో అనర్థాలు తలెత్తుతాయన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్, రూరల్ సీఐ రేవతమ్మ, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు రమేష్, ఉమామహేశ్వరరావు, ధనుంజయనాయుడు, తారకేశ్వరరావు, రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, సిబ్బంది

5న మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

ప్రజాశక్తి-కె.కోటపాడు:ఎపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం, కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల యూనిట్ ఎన్నికలు ఈనెల 5న నిర్వహిస్తున్నామని సంఘ జిల్లా కార్యదర్శి, ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న డివిఎన్ గౌరీపతిరావు తెలిపారు. స్థానిక ఇంజనీరింగ్ కార్యాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం మూడు గంటలకు కే కోటపాడు దేవరపల్లి మండలాలకు చెందిన మండల పరిషత్ సిబ్బంది, జిల్లా పరిషత్ హై స్కూల్స్‌లో పనిచేస్తున్న మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొనాలని కోరారు.

పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం

ప్రజాశక్తి- నక్కపల్లి: జీవన ప్రమాణాలు మెరుగుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం హెల్త్ సబ్ కమిటీ సభ్యులకు పోషకాహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, పోషకాహారం తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. పోషకాహారం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. బహిరంగ మలవిసర్జన నిర్మూలనలో భాగంగా ప్రతీ సభ్యురాలు వ్యక్తిగత శానిటరీ టాయిలెట్ నిర్మించుకోవాలని సూచించారు. పెరటి కోళ్ళు, పెరటి తోటలు పెంపకం గురించి వివరించారు. చిరు ధాన్యాలు, ఆకుకూరల ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజు, కోటి, అప్పారావు, సన్యాసిరావు, దేవినమ్మ, ప్రసాద్, అకౌంటెంట్ గీత , లిఖిత, సబ్ కమిటీ సభ్యులు, ఎంఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిఎం శ్రీనివాసరావు

ఎస్‌విఎస్ కెమికల్ పరిశ్రమ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి : సిపిఎం

ప్రజాశక్తి అనకాపల్లి :అచ్యుతాపురం, రాంబిల్లి ఎస్ఈజెడ్ పరిధిలోని ఎస్‌విఎస్ కెమికల్ ఇండస్ట్రీలో జరిగిన భారీ అగ్ని ప్రమాదం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి, నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తోందని దీనిపై సమగ్ర విచారణ జరిపి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. . నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన రాంబిల్లి, అచ్యుతాపురం పారిశ్రామిక ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడిదారుల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తూ, కార్మికుల ప్రాణాలను పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. . ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, సేఫ్టీ డిపార్ట్మెంట్లు పర్యవేక్షణ లేకపోవడంతోనే నిత్యం ఇలాంటి ప్రమాదాలు పునరావతమౌతున్నాయని మండిపడ్డారు. ఘటనలు జరిగినప్పుడు మంత్రులు, అధికారులు హడావుడిగా పర్యటనలు, ప్రకటనలు చేస్తున్నారే తప్ప, ముందస్తు చర్యలు తీసుకోవడంలో, పరిశ్రమల్లో భద్రతా నిబంధనలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావతం కాకుండా అన్ని పరిశ్రమల్లో తక్షణమే సమగ్ర భద్రతా ఆడిట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు.

మునగపాక: రాంబిల్లి ఎస్ఇజెడ్‌లోని ఎస్‌విఎస్ కెమికల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, కార్మిక శాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వలన తరచూ పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పరిశ్రమలో విధులకు హాజరైన కార్మికుల లిస్టు వెంటనే ప్రకటించాలని, ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, కంపెనీలో కార్మికుల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

అద్దె చెల్లించలేదని సచివాలయానికి తాళాలు

ఏడాది బకాయి ఉందని ఇంటి యజమాని ఆవేదన
ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణ

ప్రజాశక్తి -వద్దాది : ఏడాదిగా ఇంటి అద్దె చెల్లించలేదని ఏకంగా సచివాలయానికే ఇంటి యజమాని తాళాలు వేసిన ఘటన బుచ్చయ్యపేట మండలం లోపూడిలో శనివారం చోటుచేసుకుంది. వివరాలివి. 2019లో అప్పటి ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటైన తొలిరోజుల్లో లోపూడి పంచాయతీలో సకల బాబూరావుకు చెందిన ఇంటిని అద్దెకు తీసుకుని అందులో సచివాలయాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి నాలుగైదేళ్లపాటు అద్దెను సక్రమంగా చెల్లించినా, గడచిన ఏడాదిగా అద్దె చెల్లించడం లేదని బాబూరావు అంటున్నాడు. దీనిపై ఎంపిడిఒతోపాటు సచివాలయ ఉద్యోగులకు అనేకసార్లు అడిగినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదని బాబూరావు వాపోయాడు. ఏడేళ్లుగా తన ఇంటిలో సచివాలయం నిర్వహించటం వల్ల ఇల్లు పూర్తిగా మరమ్మతులకు గురైందని బాబూరావు అంటున్నాడు. ఇంటి తలుపులు కిటికీలు పూర్తిగా ధంసమైపోయినా, కనీసం కనీసం మెయింటినెన్స్ కూడా చేయకుండా అలాగే సచివాలయం నిర్వహిస్తున్నారని అన్నారు అద్దె ఇవ్వకపోగా, ఇంటిని ఖాళీ చేయాలని పలుమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వ హయాంలోనూ అద్దె చెల్లింపులు సరిగా జరగలేదని, అద్దెబకాయిల కోసం అనేకసార్లు ఇంటికి తాళాలు వేసిన సందర్భాలున్నాయని, ఆ తర్వాతే ఇంటి అద్దె ఇచ్చేవారిని బాబూరావు అంటున్నారు. ఏడాదిగా బకాయి ఉన్న ఇంటి అద్దెను చెల్లించడమో, లేకుంటే ఇంటిని ఖాళీ చేయాలని బాబూరావు కోరుతున్నాడు. శనివారం సచివాలయ సిబ్బంది ఫీల్డ్ వర్క్‌లో వుండడంతో సచివాలయానికి తాళాలు వేసినా వారికి ఎటువంటి ఇబ్బంది తలెత్తలేదని తెలుస్తోంది. సచివాలయానికి తాళాలు వేసిన విషయమై స్థానికులు కొందరు మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయినా సాయంత్రం వరకు ఏఒక్కరూ అధికారికంగా స్పందించకపోవడం విశేషం .కాగా దీనిపై తమకు ఎటువంటి అధికారిక సమాచారం లేదని ఎంపిడిఓ శివప్రసాద్ నారాయణ తెలిపారు

తాళాలు వేసిన లోపూడి సచివాలయం

పర్యావరణ పరిరక్షణతో భావితరాలకు భద్రత

న్యాయ అవగాహన సదస్సులో జడ్జి విజయ

సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయ

ప్రజాశక్తి- యలమంచిలి టౌన్ : నేడు పర్యావరణాన్ని పరిరక్షిస్తే, రేపటి భావితరాల ఆరోగ్యం, మనుగడకు భద్రత ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి పి విజయ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పర్యావరణం పరిశుభ్రతలో భాగంగా 'నేటి రక్షణే - రేపటి భద్రత' అనే అంశంపై న్యాయ అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి విజయ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రస్తుత అపార్ట్మెంట్ కల్చర్‌లో స్థలం అందుబాటులో లేని చోట కూడా, కనీసం చిన్న కుండీల్లో మొక్కలు పెంచే పద్ధతిని అలవర్చుకోవాలని కోరారు. చెరువులు ఆక్రమణకు గురికాకుండా చూడాలని పాలిథిన్ వినియోగం మానుకోవాలని, తడిపొడి చెత్తను పారిశుద్ధ్య సిబ్బందికి అందించి పరిశుభ్రతకు కాపాడాలని కోరారు. పర్యావరణ హక్కులు, చట్టాలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కొండలరావు, ఎజిపి డి వెంకట్రావు, బార్ అసోసియేషన్ సెక్రటరీ లాలం వెంకట రామకృష్ణా రావు, ప్యానల్ లాయర్లు టి.నూకరాజు, హరి శంకరావు, సిహెచ్ శ్రీనివాసరావు, ఎస్ రమేష్, వి.కృష్ణ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాస్, పారా లీగల్ వాలంటీర్లు, మున్సిపల్, సచివాలయ, న్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తి బకాయి చెల్లిస్తే / ఎస్‌సి లబ్ధిదారులకు వడ్డీ మాఫీ

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకి సంబంధించి ఎన్ఎస్ఎఫ్‌డిసి పథకం క్రింద 307 మందికి, ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకం కింద 224 మంది ఎస్సి లబ్దిదారులకు లబ్ది చేకూరనుందని జిల్లా షెడ్యూలు కులముల సేవా సహకార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు తెలిపారు. అయితే, ఈ పథకం కింద వడ్డీ మాఫీ పొందాలంటే బకాయి పడ్డ అసలు మొత్తాన్ని నాలుగు నెలల లోపు, అనగా వచ్చే ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తిగా జిల్లా షెడ్యూలు కులాల సేవా సహకార సంస్థ, విశాఖపట్నం వారికి చెల్లించాలని, అట్లు చెల్లించిన వారికి మాత్రమే వడ్డీ మాఫీ వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం వారు ఇచ్చిన అవకాశాన్ని ఎస్సి లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈడీ సూచించారు.